ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
శుక్రవారం 25, నవంబర్ 2022 16 పేజీలు




## వైభవోపేతంగా కోటి దీపోత్సవ మహోత్సవం

16లో...



# ఎవరీ ఈటల?



- జీపీఏ రిజిస్ట్రేషన్‌లతో భారీ మోసం
- రూ.30కోట్లకు పైగా మునిగిన కొనుగోలుదారులు
- గృహ అనుమతులు రాక బాధితుల గగ్గోలు
- 14ఎకరాల వెంచర్‌లో అడుగడుగునా అక్రమాలు
- బఫర్‌జోన్ ఆక్రమణ ద్వారా బరితెగించిన రియల్టర్లు



## పెద్దతండా వెంచర్‌లో పెద్ద తలకాయలు

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : ఖమ్మం రూరల్ మండలంలో మరో కళ్లు తిరిగే అక్రమం చోటుచేసుకుంది. జీపీఏ రిజిస్ట్రేషన్‌లతో ప్లాట్లు అంటగట్టి రూ.30 కోట్లకు పైగా మూటగట్టుకుపోయిన వ్యక్తి ఎవరన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గుర్రాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోగల పెద్దతండా సమీపంలో ఏర్పాటు చేసిన 14 ఎకరాల వెంచర్ వ్యవహారం ఇప్పుడు అధికారుల మెడకు చుట్టుకోబోతోంది. జీపీఏ రిజిస్ట్రేషన్‌లతో ప్లాట్లు అంటగట్టడమే కాక బఫర్ జోన్ ఆక్రమణ కూడా జరగడం పెద్దతలకాయల పాత్రను తేటతెల్లం చేస్తోంది. ఈటల వికాస్ పేరుతో తొలుత ఆరంభమైన ఈ అక్రమాన్ని ప్రస్తుతం ఖమ్మం నగరానికి చెందిన ఓ రియల్టర్ యథేచ్ఛగా కొనసాగిస్తుండగా అధికారులు చోద్యం చూస్తుండడం వెనుక బలమైన శక్తుల ప్రమేయం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఖమ్మం, సూర్యాపేట ప్రధాన రహదారికి కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో నిబంధనలను తుంగలో తొక్కేసి కొనుగోలుదారులను నిండా ముంచిన ఈ.. ఈటల ఎవరన్నది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది.

2లో..

బఫర్ జోన్ ఆక్రమణ దృశ్యం



16లో...

## ఎఫ్ఆర్‌వోకు నివాళ్లర్పించిన కలెక్టర్



16లో...

## ఐఎస్ఎల్ టోర్నమెంట్‌కు వసతి సౌకర్యాలపై అధికారులకు పీవో దిశానిర్దేశ్యం

## పద్మ వ్యూహంలో..

# అటవీ శాఖ

### పోడు సమస్యకు గ్రామ సభ పరిష్కారం చూపగలదా

- అసలైన లబ్ధిదారుల గుర్తింపు కత్తిమీద సాము
- అటవీహక్కుల చట్టాన్ని కాదని చేసేదేంలేదు
- తమను బలిచేస్తున్నారంటూ సిబ్బంది రోదన



అశ్వారావుపేట-ప్రభాతవార్త

పోడుభూముల సమస్య క్రమేపీ కల్లోల పరిస్థితులకు దారితీస్తున్నది. చాలా ఏళ్ళుగా ఈ వ్యవహారంలో ఓ ముగింపు రాకపోగా..,రానురానూ ఆరోగ్యకర వాతావరణం కనుమరుగైపోతున్నది. ఇందుకు కారణాలేవైనా, కారకులెవరైనా, నిబద్ధతగల రేంజి ఆఫీసర్ శ్రీనివాసరావుని మనం పోగొట్టుకున్నాం. రోజులు గడిచేకొద్దీ గాయాన్ని అందరం మరచిపోవచ్చుగాక, కానీ..,ఈ మలుపు చాలా ప్రమాదకరమైంది.

2లో..

# ఎవరీ ఈటల?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు పంచాయతీలో ఓ రియల్టర్ దుస్సాహసానికి ఒడిగట్టాడు. 14.30ఎకరాల స్థలం కొనుగోలు చేసి ఎలాంటి అనుమతులు లేకుండానే నేరుగా ప్లాట్లు ఏర్పాటు చేశాడు. ప్లాట్లకు హద్దు రాళ్ల ఏర్పాటు చేసి అక్రమంగా ప్లాట్ల విక్రయాలకు పాల్పడ్డాడు. ఈ వెంచర్‌ను మాజీ టీఆర్ఎస్ మంత్రి బంధువునని చెప్పి రియల్టర్ ఏర్పాటు చేయడం విశేషం. సదరు పెద్దాయన మంత్రిగా ఉన్న సమయంలో ఆయన పేరుతో అధికార బలాన్ని అడ్డం పెట్టుకుని అధికారులపై బెదిరింపులకు దిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. మా వెంచర్ జోలికి వస్తే మీ సంగతి చూస్తామంటూ అక్రమ వెంచర్‌ను యథేచ్ఛగా కొనసాగించారు. అధికారానికి కార్పొరేషన్ పంచాయతీ కూడా అండ అయింది. ఇంకేముంది ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలను విలీనం చేసిన సమయంలో ఈ దందాకు తెరలేపాడు. విలీన వివాద సమయంలో అటు కార్పొరేషన్ కానీ ఇటు పంచాయతీలో కానీ లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరించాడు. పట్టించుకునే అధికారులు లేకపోవడంతో వెంచర్‌ను ఏర్పాటు చేసి కొనుగోలుదారులకు అంటగట్టేశాడు. రియల్టర్‌లపై అప్పటి సబ్ రిజిస్టర్ సహకారంతో జీపీఏ రిజిస్ట్రేషన్లు చేసి అమ్మకాలు జరిపాడు. ఇంతలో కార్పొరేషన్ విలీన గ్రామాలు కాస్త తిరిగి మరల పంచాయతీలుగా యధాస్థితికి వచ్చేసాయి. ఇంటి కలను నెరవేర్చుకోవడం కోసం ప్లాట్లు కొనుగోలుదారులు ఇంటి పర్మిషన్ కోసం వెళ్లేసరికి పెద్ద షాక్ తగిలింది. అనుమతులు లేని అక్రమ వెంచర్‌లో పర్మిషన్ ఇవ్వడం కుదరదని అధికారులు తేల్చి చెప్పారు. దీంతో రూ.30కోట్లకు పైగా వెచ్చించి ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు ఇండ్లు కట్టుకునే యోగ్యత లేక బావురమంటూ నిత్యం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

**కాలువ బఫర్ జోన్ ఆక్రమణ..**

అక్రమ వెంచర్ ఏర్పాటు చేయడమే కాకుండా కాలువ బఫర్ జోన్ కూడా ఆక్రమించుకుంటున్నారు. వెంచర్ ఏర్పాటు చేసిన స్థలం పక్కన కాలవపై గోడని నిర్మాణం చేశారు. ఈ కాలువ సుమారు 40 అడుగులు ఉండాల్సి ఉంది. ఇప్పుడు ఆరడుగులకు కూచించుకుపోయింది. కాలువపై అక్రమంగా గోడ నిర్మించడంతో నీరు ఉధృతంగా ప్రవహిస్తే పక్కనే ఉన్న పొలాలు మునిగిపోయే పరిస్థితి ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. అసలు ఈ గోడ ఏర్పాటు చేసుకోవడానికి ఐబీ అధికారులు దగ్గర నుండి ఎన్ఓసి తీసుకోవాల్సి ఉన్నప్పటికి సదరు రియల్టర్ బరితెగించి బఫర్‌జోన్‌ను సైతం ఈ వెంచర్‌లో కలిపేసుకున్నాడు. బఫర్ జోన్ నిబంధనలనకు విరుద్ధంగా ఇంత ఉల్లంఘన జరుగుతున్నా సంబంధిత అధికారులు కూడా ఉధాసీనత కనబరస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



అదలా ఉండగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి వ్యాపారి ఇష్టారీతిన వెంచర్ ఏర్పాటు చేశాడు. ఈ వెంచర్‌కు 30ఫీట్ల వెడల్పు రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను నిర్మించాలి. విద్యుత్, తాగునీటి వసతి కల్పించాలి. ప్లాట్లు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకునే ప్రజలకు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల నిబంధనల మేరకు పార్కులు ఏర్పాటు చేయాలి. అందులో సొంత ఖర్చులతో మొక్కలు నాటి అభివృద్ధి చేయాలి. దీని కోసం స్థానిక సంస్థలకు ఎకరానికి 10శాతం గ్రీన్ బెల్ట్ స్థలాన్ని వెంచర్ యజమాని అప్పగించాల్సి ఉంది. ఈ ఏర్పాట్లు అన్నీ చేశాకే లే అవుట్ అనుమతులకు దరఖాస్తు చేయాలి. అధికారులు నిబంధనల మేరకు అభివృద్ధి జరిగిన పక్షంలో లే అవుట్ అనుమతులకు నిర్ణీత ఫీజును ప్రభుత్వానికి చెల్లించాలి. అయితే ఈ వెంచర్‌లో ప్రభుత్వం నిబంధనలు ఏమీ అమలు కాకపోవడంతో తెర వెనక ఉన్న పెద్ద తలకాయల పాత్రను బట్టబయలు చేస్తోంది.

**అధికారుల మెడకు బిగుసుకుంటున్న ఉచ్చు..**

అక్రమంగా వెలిసిన వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసి నిండా మునిగిన బాధితులు ఆందోళనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారి అధికారుల మెడకు చుట్టుకోబోతోంది. మరోవైపు ప్రస్తుతం ఖమ్మం నగరానికి చెందిన ఓ రియల్టర్ యథేచ్ఛగా బఫర్ జోన్‌ను అక్రమించి మరీ తాను కూడా తక్కువ తినలేదని నిరూపిస్తూ కాలువపై గోడలు నిర్మించడం కూడా అధికారుల ఉధాసీనతను బట్టబయలు చేయబోతోంది. ఓ వైపు భారీ అక్రమాలు, మరో వైపు బాధితుల ఆందోళనలు వెరసి ఈ వ్యవహారం రెవెన్యూ, ఇరిగేషన్, మండల పరిషత్తు అధికారులకు తలనొప్పిగా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# పద్మవ్యూహంలో అటవీశాఖ

**(మొదటి పేజీ తరువాయి..)**

మన ప్రాంతపు గిరిజనుల మానసిక పరిస్థితి వేరు..,అదే, చత్తీస్‌గడ్ నుంచి వలసవచ్చిన గుత్తికోయల మొరటుతనం వేరు. ఇది మనందరికీ తెలిసిందే. దీనికితోడు రేంజర్ హత్య వెనుక మరెన్నో కారణాలను కూడా.., జరగాల్సిన నష్టం జరిగిపోయాక..,వల్లెవేసుకుంటున్నాం. ఓపక్క వివాదాలు రోజులు గడిచేకొద్దీ తీవ్ర రూపం దాలుస్తున్న క్రమంలో, అటవీసిబ్బంది పై పోడుభూములను ఆశిస్తున్న వారు మనస్పర్థలు పెంచుకుంటున్నారు. కొద్ది నెలలుగా అనేక గిరిజన గ్రామాల్లో దాదాపు ఇరు పక్షాలకూ మధ్యన యుద్ధవాతావరణం కనిపిస్తూనే ఉంది. అయినా రేంజర్ శ్రీనివాసరావుకి రక్షణ కల్పించలేకపోవడం ఒకరకంగా వ్యవస్థాగతమైన లోపంగానే చెప్పుకోవడం తప్ప, అంతకుమించి మరణించిన వారిని తిరిగి తీసుకురాలేం కదా. అటవీశాఖ యావత్తూ రోధిస్తున్నది. ఆయుధాలు కావాలంటూ ఆందోళన మొదలెట్టింది. ఈ క్రమంలో గురువారం నాడు కొందరు ఆశాఖాధికారులు పత్రికలవారితో మాట్లాడుతూ..,ఆసక్తికరమైన ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు. అదేమంటే..,"జాతీయ పోడు హక్కుల చట్టం పరిధిలోకి రానటువంటి దరఖాస్తుదారులకు ఏవిధంగా లబ్ధి చేకూర్చాలి..గ్రామ సభల్లో వీరికి ఏం సమాధానం చెప్పాలి ?". ఇదీ ఆ అధికారులు అన్నమాటలు. ఇక్కడే సమస్యంతా పోగుపడి ఉన్నది. విప్పలేని చిక్కుముడులన్నీ ఇక్కడే ఇమిడి ఉన్నాయి. పోలీస్ తరహాలో ఆయుధాలిచ్చినా..,బిఎస్ఎఫ్ స్థాయిలో రక్షణ వలయాలను సమకూర్చినా..,ఈ భద్రతా సమూహాలేవీ " పోడు సమస్యకు " ఏవిధమైన పరిష్కారం చూపలేవు. ఇది లేనప్పుడు పోడుభూముల ఆశావహుల డిమాండ్‌ని తీర్చలేరు. అది తీరనప్పుడు అటవీశాఖ ఇదే విధంగా ఏళ్ళతరబడి మానసిక సంఘర్షణ అనుభవించి తీరాల్సిందేనా అనేది వారి ఆదోళన.

**శ్రీనివాసరావు బలిదానం పరిష్కారాన్ని చూపగలదా ?**

కనీసం రేంజర్ జీవిత త్యాగమైనా పోడు సమస్యకు పరిష్కారం చూపగలదా అంటే..,ఒక్కమాటలో అవుననే పరిస్థితి లేనేలేదు. దీనికి సమాధానాన్ని ప్రభాతవార్త ఇప్పటికే పలుమార్లు చెప్పడం జరిగింది. సందర్భం వచ్చింది కాబట్టి మళ్ళీ ప్రస్తావించక తప్పట్లేదు. ముందుగా మనం ఫారెస్ట్‌డ్వెల్లర్స్ ఏక్ట్ (అటవీహక్కులచట్టం)-2005 చెబుతున్నదేమిటో అర్థం చేసుకోవాలి. 13.12.2006 తేదీకి ముందు..,గిరిజనులైతే రెండు తరాలు, గిరిజనేతరులైతే మూడు తరాల పాటు, అడవుల్లో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుంటే..,అదిగో అలాంటి వారిని గుర్తించి, వారికి ఆ భూములపై సకల రికార్డు హక్కులిమ్మని ఆ కేంద్ర చట్టం చెప్పింది. లబ్ధిదారుల గుర్తింపు కూడా "పెసా" కమిటీల ద్వారా గ్రామసభలు నిర్వహించి, అప్రూవ్ చేయాలని, ఇలా ఆమోదం పొందిన వారికి మాత్రమే పోడు పట్టాలివ్వాలని చట్టంలో పొందు పరిచారు. కానీ జరిగిందేమిటి ? నాటి ప్రభుత్వాల పరస్పర విరుద్ధ నిర్ణయాలతో..,ఈ ఫారెస్ట్‌డ్వెల్లర్స్ ఏక్ట్ కాస్తా..,అపార్థాలకు దారితీసి అంతా గందరగోళమైంది. 2006 డిశెంబర్-13 కటాఫ్ డేట్ పెడితే..,ఈచట్టం రాష్ట్రపతి ఆమోదం పొందిందో లేదో..,ఇంకేముంది "అడవుల్ని ఎవరు నరికేసినా పట్టాలిచ్చేస్తారు" అంటూ పలు రాజకీయ పార్టీలు వారి స్వార్థప్రయోజనాలకోసం తప్పుదారి పట్టించేశారు. అడవుల్ని నరికించేశారు. పరిస్థితులు అదుపు తప్పుతున్నాయని, అటవీహక్కుల చట్టంలోని ప్రయోజనాలను హైజాక్ చేసేందుకు, బోగస్ లబ్ధిదారులు పుట్టుకొస్తున్నారంటూ, ఆరోజుల్లోనే కేంద్ర రాష్ట్ర నిఘా సంస్థలు ప్రభుత్వాలను హెచ్చరించినా, ఎవ్వరూ పట్టించుకోలేదు. దీంతో చట్టంలోని కటాఫ్‌డేట్ కి ముందున్న లబ్ధిదారుల సంగతి దేవుడెరుగును..,ఆ తరువాత కూడా పోడుసాగుదారులు కుప్పలు తెప్పలుగా పుట్టుకొచ్చారు. అసలైన అర్హులెవరో, బోగస్ వారెవరో..వాళ్ళూ వీళ్ళూ కలగలిసిపోయి, గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. అవే నేటికీ కొనసాగుతున్నాయి. ఈరోజు ప్రభుత్వం చిత్తశుద్ధితో "లబ్ధిదారుల గుర్తింపుకోసం" గ్రామసభలను ముమ్మరం చేసింది. ఐతే ఈ సభల్లో 2006 డిశెంబర్ 13 తరువాత పోడు పొజిషన్‌కి వచ్చిన వారూ ఉన్నారు..,ఉంటారు..,సహజం. కానీ వీళ్ళని ఎంపిక చేయడం జరిగేపనికాదు. అందుకు అటవీహక్కుల చట్టమే అంగీకరించదు. మరి వీళ్ళని ఏం చేయాలి ? చేసేదేముంది, మీరు అనర్హులని పక్కన నిలబెట్టాలి. అలా చేస్తే వాళ్ళు ఊరుకుంటారా ? అస్సలు ఊరుకోరు. వాళ్ళ అసంతృప్తి అలా కొనసాగుతూనే ఉంటుంది. తద్వారా పుట్టే పోరాటాలు ఉండనే ఉంటాయి. ఈ ప్రశ్నలకు జవాబులు ఎవరు చెప్పాలి ? 2006 తరువాత అడవుల్ని నిలువునా నరికేస్తుంటే ఆపలేని నాటి ప్రభుత్వాలదా ? లేక సర్కార్ ఆదేశాలను మాత్రమే అమలుచేస్తూ, అడవుల్ని పరిరక్షించే విద్యుక్తధర్మంతో నానా మాటలు పడుతున్న అటవీ అధికారులదా ? ఈరెంటికీ సమాధానాలు ఎప్పటికీ దొరకవు. చట్టంలో పొందుపరచిన కటాఫ్‌డేట్‌కి లోబడి లబ్ధిదారులను గుర్తించి, తత్తిమా వాళ్ళని వదిలేసే పరిస్థితి ప్రస్తుతానికైతే లేదని అటవీసిబ్బందే వాపోతున్నారు. ఏం చేయలేని పరిస్థితుల్లో తాము మాత్రమే సమిధలమవుతున్నామని వారు పడుతున్న ఆవేదన హృదయవిదారకమే. ఇలాంటి సందర్భాల్లోనే వేదాంత ధోరణి పుట్టుకొచ్చి " కాలమే పరిష్కారం చూపాలి" అంటూ అందరూ మనసు దిటవు చేసుకోవడం మినహా చేసేదేముంది ? ఇలాంటి లోపభూయిష్ట నిర్ణయాల నేపథ్యం లో శ్రీనివాసరావు బలయ్యారు.

# నిజ జీవితంలో ఎక్కడ ఎలా ఉపయోగపడతాయో అవి నేర్పాలి

**- వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ సభలో ఎమ్మెల్యే హరిప్రియ**

**- అంగరంగ వైభవంగా ప్రారంభమైన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన**

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

నిజ జీవితంలో ఎక్కడ ఎలా ఉపయోగపడతాయో చెప్పాల్సిన బాధ్యత గురువుపై ఉంటుందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందులోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. పాఠశాలలో గురువు బోధించే ఏ అంశమైనా అది నిజ జీవితానికి ఉపయోగ పడుతుందని గుర్తించి దానిని ఉపయోగించుకొని మెలగాల్సిన అవసరం విద్యార్థులపై ఉందన్నారు. చదివిన చదువు జీవితంలో ఉపయోగపడక పోతే దాని సార్థకత ఉండదని అన్నారు. ముఖ్యంగా గురువుల్ని కోరేది తానొకటి అన్నారు. నూతన అంశాలకు అనుగుణంగా నేర్చుకున్న సైన్సు, మాథ్స్ లాంటివి ఎలా ఉపయోగ పడతాయో గుర్తించాలన్నారు. ప్రతి విజ్ఞానం విద్యార్థులకు ఉపయోగ పడాలన్నారు. రేపటి తరాలకు ఉపయోగపడేది నేర్పాలి, నేర్చుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితి అందరికీ తెలిసిందే. భూమి, నీరు, గాలి అన్నీ కూడా కలుషితమవుతున్నాయి. దీనిపై సైన్సుపరంగా అంత పురోగతి సాధించలేదు.




భవిష్యత్తులో ఈ విద్యార్థులందరూ సైంటిస్టులుగా, పరిశోదకులుగా ఎదిగి మానవాలికి ఉపయోగ పడే కలుషితాన్ని నిరుదించగలిగేవి కనిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రక్షాళన చేసి సైంటిస్టులుగా విద్యార్థులు ఎదగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సైన్సుకు మించింది లేదు, మనం దేవుళ్లను మొక్కుతున్నాం, కానీ సైన్సును గౌరవించాల్సిందే, నమ్మాల్సిందేని దానిని ఆధారం చేసుకొని విజ్ఞాన వేధికను ఉపయోగించుకోవాలని కోరారు. ఇల్లెందు చరిత్ర అంటేనే బొగ్గు, బొగ్గుట్ట. అలాంటి చరిత్ర కలిగిన బొగ్గుట్టను రక్షించుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. విజ్ఞాన శాస్త్ర పరిశోధనకు సంబంధించి ఇల్లెందు అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇక్కడ ఏర్పాటు చేయడం తమ అదృష్టమన్నారు. విజ్ఞాన శాస్త్రంలో గతంలో లేని విధంగా ఇక్కడ 600 మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడం మంచిదన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇలాంటి కార్యక్రమాలు పెట్టడం వల్ల పట్టణ విద్యార్థులకే ఉపయోగమని, గ్రామీణ, ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు కూడా ఉపయోగ పడాలని ఇల్లెందులో ఏర్పాటు చేశామని తెలిపారు. ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ మాట్లాడుతూ విజ్ఞానం అనంతమని, దానిని నేర్చుకొని ప్రయోగించడం తమ తెలివి తేటలకు సంబంధించిందన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రయోగాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులు తయారీ చేసిన ఒక్కో ప్రయోగం ఒక్కో విధంగా ఉండటం విద్యార్థులు దానిని వివరించే విధానాన్ని ఎమ్మెల్యే హరిప్రియను ఆకట్టుకుంది. తమ ప్రతిభ ఇంత ఉందా అన్నట్టుగా విద్యార్థులు చేయడం విశేషం. మొదటి రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 239, ప్రభుత్వ పాఠశాలల నుంచి 44, కేజీబీవీ పాఠశాలల నుంచి 26, ఐటీడీఏ పాఠశాలల నుంచి 124, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 25, రెసిడెన్సియల్ పాఠశాలల నుంచి 40, ప్రవేటు పాఠశాలల నుంచి 166, మొత్తం 664 పాల్గొన్నారని జిల్లా సైన్సు అధికారి చలపతిరాజు తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనకు వచ్చిన విద్యార్థులు, వారి వెంట వచ్చిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే హరిప్రియ ఫౌండేషన్ ద్వారా భోజనాలను మూడు రోజుల పాటు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు జేకే శ్రీను, చీమల సుజాత, ఇల్లెందు ఇన్‌చార్జి ఎంఈవో రాంసింగ్, సింగరేణి డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు, డీసీసీబి సెక్రటరీ మాధవరావు, నాగరాజశేఖర్, సతీష్ తోపాటు జిల్లాలోని పలు పాఠశాలల ఎంఈవోలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజేశ్వరరావుకు నివాళులర్పించిన సండ్ర

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 24*

ఆకస్మికంగా మరణించిన రిటైర్డ్ ఆర్డీవో చెన్నుపాటి రాజేశ్వరరావు పార్థీవ దేహాన్ని హైదరబాద్‌లో వారి నివాసంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఖమ్మం ఆర్డీవోగా పనిచేసి అనేక సేవలను అందించిన వారి ఆకస్మిక మరణం బాధాకర విషయం అని తెలిపి వారు అందించిన సేవలను సండ్ర స్మరించుకున్నారు. మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన కాలంలో ఎంతో ఆదర్శంగా పనిచేసిన రాజేశ్వరరావు (71) మరణంతో విషాదం నెలకొంది. వైరా, ఖమ్మంలలో ఎంవిఐగా పనిచేసి ఆదిలాబాద్‌కు ఆర్టీవోగా పదోన్నతిపై బదిలీ చేసారు.





ఖమ్మం, వైరా తల్లాడ మండలాల్లో ఎంతో మందికి పరిచయం ఉన్న రాజేశ్వరరావు మరణం విషాదాన్ని నిలిపింది. ఎంతో సౌమ్యుడిగా పేరున్న రాజేశ్వరరావు మరణంతో కుటుంబసభ్యులు జీరి ్ణంచుకోలేక పోతున్నారు. రాజేశ్వరరావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉండగా మృతదేహాన్ని మం త్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య, డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎసిపి పూనాటి నరసింహారావు, పిఆర్‌టియు జిల్లా నాయకులు పూనాటి వెంకటేశ్వరరావు సందర్శించి

# రైతుల సమస్యలపై కాంగ్రెస్ ధర్నా

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో రైతుల సమస్యలను పరిష్కరించాలంటూ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే తీర్చాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గురువారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ధరణి పోర్టల్, రద్దు రైతుల రుణమాఫీ వంటి అంశాలపై నిరసన, ధర్నా కార్యక్రమాలను నిర్వహించారు. అందులో బాగంగా ఇల్లెందులో సైతం రైతాంగ సమస్యలపై కాంగ్రెస్ శ్రేణులు నిరసన, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు లక్కినేని సురేందర్, చీమల వెంకటేశ్వర్లు, ధళోసింగ్, రామచందర్‌నాయక్, డాక్టర్ రవి, వీరు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో బాగంగా రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ధరణి పోర్టల్ తప్పుల తడకగా మారిందని వెంటనే ధరని పోర్టల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలేక పోవడంతో తీవ్ర నష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఏకకాలంలో రుణాల మాఫీతో పాటు, ధరని పోర్టల్‌ను రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డ డినియేల్, పులి సైదులు, జలీల్, సామ్రాట్, సుదర్శణ్‌కోరి, హరికృష్ణ, ఎండి. జాఫర్, రాజయ్య, మహబూబ్, జగన్నాథం, వెంకటనా రాయణ, లక్ష్మణ్‌రావు కమలమ్మ, స్వరూప, చెంచమ్మ, జీవి భద్రం తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ చైర్మన్

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



ఇల్లెందు పట్టణంలోని 24వార్డులలో గల సమస్యలను నేరుగా మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు దృష్టికి తీసుకొచ్చే విధంగా ప్రతి శుక్రవారం డయల్ యువర్ ఛైర్మన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆంకుశ్‌షావళి పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డయల్ యువర్ ఛైర్మన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ డయల్ యువర్ అధికారుల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఈ డయల్‌యవర్ ఛైర్మన్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ప్రజలు సమస్యలను తెలిపేందుకు 9059359694 నెంబర్‌కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## నిర్విఘ్నంగా కొనసాగుతున్న అన్నదానం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీలోగల హరిహర క్షేత్రంలో నిత్యాన్న దాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుందని ఆలయ ఛైర్మెన్ కొప్పురావూరి భాస్కర్‌రావు, గురుస్వామి దాస్యం ప్రవీణ్ తెలిపారు. 41 రోజుల పాటు అయ్యప్ప మాలధారులకు ఈ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. అన్నదానం ప్రారంభించి 5 రోజులు అవుతుందని నిత్యం అన్నదాన కార్యక్రమంలో 500 మంది అయ్యప్ప మాలధారులు పాల్గొంటున్నారని తెలిపారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన మాలధారులకు గత 14 సంవత్సరాలుగా నిర్వఘ్నంగా కొనసాగిస్తున్నా మని దాతలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని తెలిపారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి: భూక్యా

*వైరా, నవంబర్24, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఆస్థులను కాపాడాలని, రూ.50కోట్ల అవినీతి జరిగిందని, ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం వైరా నియోజకవర్గ ఇంచార్జి, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు. గురువారం పార్టీ సమావేశంలో మాట్లాడుతూ 2018లో వైరా మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత రూ.50కోట్ల అఇనీతి జరిఇందని, ఖాళీ స్థలాలతో పాటు ప్రభుత్వ గుట్టలు అన్యాక్రాంతం అవుతున్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని విమర్శించారు. మున్సిపాలిటీ అనుమతుల కోసం ఇళ్ళు కట్టుకుం టున్న వారిని వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. అన్యాక్రాంతమైన భూములపై సిపిఎం పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో మచ్చా మణి , బొంతు రాంబాబు, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతి రావు, బోడపట్ల రవీందర్, బొంతు సమత, మల్లెంపాటి రామారావు, హరి వెంకటేశ్వర్లు, పారుపల్లి శ్రీనాథ్, తోట కృష్ణవేణి, మాడపాటి రామారావు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, గంటా ప్రసాద్ పాల్గొన్నారు.

## అకాడమిక్ టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులు నిలిపివేయాలి

*వైరా, నవంబర్24, ప్రభాతవార్త:*

విద్యా వ్యవస్థలో ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఎస్‌జిటి ఉపాధ్యాయుల మీద తీవ్ర ఒత్తిడి పెంచుతూ తీసుకునే అసంబద్ద నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని ఎస్‌టియు డిమాండ్ చేసింది. ఎస్‌టియు నాయకులు మాట్లాడుతూ బహుళ తరగతి, బహుళ విషయ బోధన సాధ్యం కాని సమయసారిని, బోధనేతర పనులు వీటన్నింటిని పరిగణనలోకి తీసుకోకుండా కేవలం కాంప్లెక్స్ స్తాయి నుండి విద్యాశాఖ కార్యదర్శి వరకు పర్యవేక్షణ పేరుతో తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. కేవలం ఎస్‌జిటి ఉపాధ్యాయుల వలనే ఆశించిన ఫలితాలు రావవడం లేదని భావించడం సరికాదని, ఇప్పటికైనా టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను నిలుపుదల చేసి ఎస్‌జిటి ఉపాధ్యాయులపై పెరుగుతున్న తీవ్రమైన ఒత్తిడిని తగ్గించి అభ్యసన ఫలితాలు సాధనలో సంఘాలతో చర్చించి తగిన ప్రణాళికలు రూపొందించాలని డిమాండ్ చేశారు. విద్యా వాలంటీర్లను నియమించకుండా పోస్టుల భర్తీ చేయకుండా ప్రధానోపాధ్యా య పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయం అందించకుండా ఉపాధ్యాయులపై రాష్ట్రసానతయి వరకు అధికారులు ఒత్తిడి పెంచడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వేముల మాధవరావు, ప్రధాన కార్యదర్శి దొడ్డా వరప్రసాదరావు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బాధితులకు ఎం.పి వద్దిరాజు ఆర్థిక సాయం



*రఘునాధపాలెం, ప్రభాతవార్త*

ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆదుకొని తన ఔధార్యాన్ని చాటుకున్న సంఘటన రఘునాధపాలెం మండలంలోని పాపటపల్లిలో జరిగింది. ఆగ్రామానికి చెందిన వృద్ధురాలు గాజుల సాయమ్మ ఇటీవల కన్నుమూసింది. ఆ కుటుంబం నిరుపేద కావడంతో ఈ విషయాన్ని ఆ గ్రామస్తులు ఎం.పి. రవిచంద్ర దృష్టికి తీసుకెళ్ళారు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న రవిచంద్ర రూ.15వేలను ఆ కుటుంబానికి అందచేయాల్సిందిగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, సీనియర్ జర్నలిస్టు కురాకుల గోపికి అప్పగించారు. దీంతో వీరు సంఘం ట్రస్ట్ బోర్డు సెక్రటరీ కనిశెట్టి నర్సయ్యతో కలిసి గురువారం ఉదయం ఆగ్రామానికి వెళ్ళి ఆమె కుటుంబసభ్యులకు వద్దిరాజు ఇచ్చిన రూ.15వేలను అందచేశారు .వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆర్థిక సాయం చేసిన వద్దిరాజుకు ఆమె కుటుంబసభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిపై పీడీ యాక్ట్

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



తరచూ దొంగతనాలకు పాల్పడి పట్టుబడ్డ వ్యక్తిపై పీడీ యాక్టును పెట్టారు ఇల్లెందు పోలీసులు. ఇల్లెందు సీఐ బానోత్ రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా తల్లాడకు చెందిన వ్యక్తి షేక్ జాని అలియాస్ జానిమియా అనే వ్యక్తి తరచూ ఇల్లెందులో దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు పట్టుపడ్డాడు. ఆయనను అరెస్ట్ చేసి ఖమ్మం జైలులో పెట్టగా, ఆయనపై జిల్లా ఎస్పీ వినీత్.జి ఆదేశాలతో ఇల్లెందు పోలీసులు గురువారం పీడీ యాక్టు పెట్టారు. ఆయనను ఖమ్మం జైలు నుంచి చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు. షేక్ జానీపై ఇల్లెందు, లక్ష్మీదేవిపల్లి పోలీస్‌స్టేషన్లో 8 కేసులు ఉన్నాయి. ఒక్క ఇల్లెందులోనే ఐదు కేసులు నమోదయ్యాయని సీఐ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న 20 కేజీల గంజాయి పట్టివేత

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు భద్రాచలం పోలీసులు 20 కేజీల గంజాయిని ఆర్టీసీ బస్టాండ్ వద్ద మైసూర్‌కు చెందిన అయుబ్‌ఖాన్ వద్ద నుండి సీజ్ చేశారు. దీంతోపాటుగా రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని సీలేరులో మాధవ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి దీనిని మైసూర్‌కు చెందిన తన బంధువు ఇలియాజ్‌కు అధిక ధరకు అమ్ముకొని అక్రమ సంపాదన చేస్తున్నాడని విచారణలో తేలిందని సీ.ఐ నాగరాజురెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజు, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ వినీత్.జీ అభినందించారు.




## హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవీ బాధితులకు బుధవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. అదేవిధంగా వారి మానసిక ధైర్యం అనే అంశాలపై పీఎల్హెచ్ఐవీ కో.ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. డా.శిరీష ప్రోగ్రాం ఆఫీసర్ (ఏ అండ్ ఎల్) పాల్గొని కార్యక్రమంలో హెచ్ఐవీ బాధితులతో మాట్లాడి వారి యొక్క ఆరోగ్య స్థితి పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.చైతన్య, చైల్డ్ఫండ్ ఇండియా డీఆర్పీ శివయ్య, సూపర్వైజర్ మధుబాబు, లింక్ వర్కర్, జరినా, రాణి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు, పరిష్కార దిశలపై సమీక్షా సమావేశం

*భద్రాచలం ప్రభాతవార్త:*



భద్రాచలంలోని తానీషా కళ్యాణ మండపంలోని సమావేశం మందిరంలో తెలంగాణ రాష్ట్ర 6వ ఆలయ ఫెన్షనర్స్ అసోసియేషన్స్ సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో భద్రాచలం, యాదాద్రి, వేములవాడలకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు. పెన్షనర్ల సమస్యలు, పరిష్కారాలపై చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య, 6వ ఆలయ రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు రవీంద్ర, వేములవాడ ఆలయ అధ్యక్షులు శంకరయ్య, భద్రాచలం ఆలయ అధ్యక్షులు సత్యనారాయణ, యాదాద్రి ఆలయ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలుపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం

*చర్ల ప్రభాతవార్త:*



చర్ల మండల కేంద్రంలో గురువారం ఉదయం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్రెడ్డి భట్టి విక్రమార్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భద్రాచలం ఎమ్మెల్యే పొదేం వీరయ్య ఆదేశాలతో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ నాయకత్వంలో మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీగా వెళ్లి తహాశీల్దార్ శ్రీనివాస్యాదవ్కు వినతిపత్రం ఇచ్చారు. మండల అధ్యక్షులు విజయ భాస్కర్రెడ్డి, జడ్పీటీసీ ఇర్పా శాంత, ఎంపీపీ కోదండరామయ్య, ఎంపీటీసీ మడకం పద్మ, నాగేశ్వరరావు, సర్పంచులు సోడి చలపతి, సరియం రాధ, నాయకులు ఇందల బూచీబాబు, భద్రం, గుడపాటి సతీష్, విజయనాయుడు, అలవాల బాలు, సుందరి సురేష్, రంగు వెంకన్న, కోటేరు ప్రసాద్రెడ్డి, జోగారావు, విద్యసాగర్, రాకేష్, అధికసంఖ్యంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన ఋణమాఫీ హామీలను నెరవేర్చాలి

**-పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి**

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన ఋణమాఫీని అమలు చేయాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్రెడ్డి పిలుపుమేరకు డీసీసీబీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోడు రైతులతో కలిసి గురువారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తొలుత లక్ష్మీనగరం గ్రామం నుండి మండల రెవెన్యూ కార్యాలయం వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పోడు రైతులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు ఇచ్చిన ఋణమాఫీని అమలు చేయడంలో విఫలమయ్యారని, రైతుల్లో అప్పుల్లో కూరుకుపోయారని ఆయన దుయ్యబట్టారు. అలాగే ఏజెన్సీలోని ఎన్నో సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీ ప్రకారం పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఛత్తీస్ఘడ్ సరిహద్దు గ్రామాలైన పైడిగూడెం, చింతగుప్ప, ములకనాపల్లి, రామ చంద్రునిపేట, మానుగట్ట,గౌరారం తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతాంగ సమస్యలపై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్కు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, వేమనరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, కోడి చంటి, తోటమళ్ళ సంగీతరావు, లంకా శివకుమార్ కనుబుద్ధి దేవా, కంగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్లగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పెద్దఆర్లగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆర్లగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, పాయం వెంకటేష్, సుమంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భద్రాచలం జీసీసీ మేనేజర్ కే.వాణిని కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రంపై ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... గతంలో ఐకేపీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేసి రైతులు పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేసేవారని ఈ సంవత్సరం ఐకేపీ సిబ్బంది కొనుగోలు కేంద్రాన్ని ఎత్తివేయడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని జీసీసీ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాలని వారు జీసీసీ మేనేజర్కు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మేనేజర్ వాణి రైతులతో మాట్లాడుతూ .. జీసీసీ ద్వారా ఆర్లగూడెం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

## రేగా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో యువకుల చేరికలు

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక వాసవి ఫంక్షన్హాల్లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ప్రభుత్వ విఫ్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మరియు పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ రేగా కాంతారావు ఆధ్వర్యంలో వివిధ పార్టీలలోని యువకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడుతూ .. బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులు అయ్యి పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చినట్లు యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీ, మండల ముఖ్యనాయకులు సుధాకర్రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్ను రద్దు చేయాలి

**-పోడు భూములకు పట్టాలు చేయాలి**

**-మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్కు వినతి**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, డిసిసి అధ్యక్షులు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య పిలుపు మేరకు మండల కేంద్రంలో రైతు సమస్యలపై ర్యాలీ నిర్వహించి అనంతరం తహశీల్దార్ భగవాన్రెడ్డికి మండల కాంగ్రెస్ శ్రేణులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రైతులు వారి ఋణాలు మాఫీకి నోచుకోవట్లేదని రైతుల బ్యాంక్ ఖాతాలను బ్యాంక్ వారు హోల్డ్ ఉంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ధరణి పోర్టల్ని తీసుకువచ్చి ధరణిలో అప్లోడ్ అయి ఉన్న భూముల వివరాలు ప్రవేట్ వ్యక్తుల చేతులకు వెళ్తుందని, ధరణి పోర్టల్ వలన రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, రైతు బంధు సరైన సమయానికి అందకపోవడం, రైతులకు అందవలసిన ఇన్పుట్ సబ్సిడిలు అందకపోవడం రైతాంగమంతా కూడా ధీనవస్థలోనికి వెళ్తున్న పరిస్థితి కన్పిస్తుందని, రాహుల్గాంధీ వరంగల్ డిక్లరేషన్ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన వెంటనే అమలు చేస్తామని, రైతాంగం అంటే దేశానికి పరిష్కరించక పోతే భవిష్యత్లో టిఆర్ఎస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అని, 30 తేదిన నియోజకవర్గ కేంద్రంలో జరిగే నిరసన దీక్షను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు తాళ్ళూరి చక్రవర్తి, నియోజకవర్గ నాయకులు బట్టా విజయగాంధీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటనారాయణ, ఐఎన్టియుసి ఉమ్మడి రాష్ట్రాల కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మోహమాద్ ఖాన్ నియోజకవర్గ మహిళా బిబ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి శ్రీనివాస్రెడ్డి, కణితి కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, పూలపెల్లి సుధాకర్రెడ్డి, టౌన్ అధ్యక్షుడు మందా నాగరాజు భాగి వెంకట్రావు, యారం నాగిరెడ్డి, కువారపు వెంకటేష్, పోలుకొండ ప్రభాకర్, మాదిశెట్టి లక్ష్మణరావు, ఎస్కే.చోటే, తాటి వీరంజనేయులు, మఠ్రం రాంబాబు, దునుకు రాము, రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన



**మధిర, నవంబర్ 24, ప్రభాతవార్త :**

రైతు సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా గురువారం మధిర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపులో భాగంగా మధిర శాసనసభ్యులు శాసన సభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్కల ఆధేశం మేరకు గురువారం మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల వెంకటరమణగుప్తా ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. రైతులు ఎదురొనకంటున్న ప్రధాన సమస్యలు ధరణి పోర్టల్ రద్దు, రైతుబీమా, రైతురుణమాఫీ, పోడు భూములు, పంటలకు గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోలు ప్రభుత్వమే చేయాలని రైతులు, నాయకులతో కలిసి రైతు సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం తహాశీల్దార్ రాంబాబుకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చావా వేణు, కమిటీ బాధ్యులు చారా బాలరాజు, సైదలిపురం సర్పంచ్ పలిబండ్ల చిట్టిబాబు, అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వరరెడ్డి, షేక్ ఫయాజ్, బోడేపూడి గోపి, చిలివేరు బుచ్చిరామయ్య, ఆదూరి శ్రీను, మాజీ సర్పంచులు కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పారుపల్లి విజయకుమార్, ఐలూరి సత్యనారాయణరెడ్డి, అల్లాడి గోపాలరావు, షేక్ బాజీ, షేక్ జహంగీర్, బిట్రా ఉద్దండయ్య, మాగం ప్రసాద్, కోట నాగరాజు, కోట డేవిడ్, మోదుగు బాబు, పగిడిపల్లి డేవిడ్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, షేక్ కరీముల్లా, మొహమ్మద్ రహీం, సునీల్ సుంకర తదితరులు నిరసన కార్యక్రమం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ధర్నా విజయవంతం



**బోనకల్, నవంబర్ 24, ప్రభాతవార్త :**

తెలంగాణ శాసనసభాపక్ష నేత మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు అనుసారం మండల కేంద్రాల్లోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రుణమాఫీ ధరణి పోస్టళన పరిష్కారం పోడు భూముల సమస్య రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఎండగడుతూ రైతులు ఈ రాష్ట్రంలోని పండించిన పంట గిట్టబాటు దర లేక సరైన సమయానికి నీళ్ళు అందక సమయపాలన లేని కరెంటు కోతలతో దిక్కుతోచని దయనీయ పరిస్థితిలో ఉన్నారు. రైతులు వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం కోసమే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, తెలంగాణ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క వారి పిలుపు మేరకు రైతులు మండల తహాశీల్దార్ కార్యాలయం నందు పలు సమస్యల మీద, స్థానిక తహాశీల్దార్ రావూరి రాధికకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ పైడిపల్లి కిషోర్‌కుమార్, కలకోట సొసైటీ అధ్యక్షులు కర్నాటి కోటి, యువజన ఉపాధ్యక్షులు ఉమ్మినేని రమేష్, మండల ఎస్సీ సిఎల్ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కందుల పాపారావు, ఎస్టీ సెల్ బానోత్ శ్రీను, యూత్ కాంగ్రెస్ భద్రునాయక్, కిలారు చిన్న వెంకటేశ్వర్లు, మర్రి రామారావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, ఎస్‌కె వాలీ, రాహుల్, అవినాష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తపోటు, మధుమేహ బాధితులకు ఎన్‌సీడీ కిట్స్ పంపిణీ



**బోనకల్, నవంబర్ 24, ప్రభాతవార్త :**

మండలంలోని కలకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తపోటు, మధుమేహ బాధితులకు ఎన్‌సీడీ కిట్స్‌ను మెడికల్ ఆఫీసర్, డాక్టర్ జె ప్రశాంత్‌లు గురువారం పంపిణీ చేశారు. మధుమోహ, రక్తపోటు భారిన పడినవారు ఎప్పటికప్పుడు ఆరోగ్య నియమాలు పాటిస్తూ డాక్టర్ సలహా మేరకు ప్రభుత్వం అందించే ఉచిత మందులను వినియోగించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. ఆశా కార్యకర్తలకు నిర్దేశించిన గణన సంఖ్య ప్రకారం మధుమోహ రక్తపోటు జాబితాను తయారు చేశారు. ప్రతి మంగళవారం కలకోట గ్రామంలో ప్రతి గురువారం రాయన్నపేట, నారాయణపురం గ్రామాల్లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి మధుమోహ రక్తపోటు బాధితులకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్య సిబ్బంది ద్వారా మందులు పంపినీ చేస్తున్నా మన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా॥ ప్రశాంత్ చేస్తున్న సేవల పట్ల గ్రామంలోని ప్రజలు అభినందిస్తున్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలి



**బోనకల్, నవంబర్ 24, ప్రభాతవార్త :**

రెసిడెన్సియల్ పద్ధతిలో ప్రతిష్టాత్మకంగా నడుపబడుతున్న కస్తూర్బీగాంధీ బాలిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు శ్రమ దోపిడికి గురౌతున్నారని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారు భోదనేతర పనుల భారంతో మానసిక ఆందోళనకు గురైతున్నారని సమానపనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పును వర్తింపజేయడం లేదా, వారు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, స్థానిక కేజీబీవి బోనకల్ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రోగ్రస్సివ్ టీచర్స్ పెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు షేక్ యాకూబ్ పాషా పాలొనగని మాట్లాడుతూ... కేజీబీవి సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 26న తలపెట్టనున్న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు ఎస్ఎస్ రామరాజు, బీసెస్ సత్యజిత్, శ్రీహరి, శంకర్‌రావు, నాగరాజులు పాల్గొన్నారు.

## నిఖార్సయిన కమ్యూనిస్టు అప్పన్న



**బోనకల్, నవంబర్ 24, ప్రభాతవార్త :**

నిఖార్సయిన కమ్యూనిస్టుగా బొడ్డుపల్లి అప్పన్న తన్న జీవితమంతా నిలిచాడని, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు గురువారం కొనియాడారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ కార్యకర్త బొడ్డుపల్లి అప్పన్న (80) అనారోగ్యంతో ఇటవల మృతి చెందారు. ఆయన సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సీపీఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, శాఖ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, జక్కా మోహన్‌రావు, ఉపేంద్ర, బొడ్డుపల్లి నాగేశ్వరరావు, తదితరులుపాల్గొన్నారు.




## సెలక్షన్‌లో సత్తాచాటి రాష్ట్రస్థాయికి మధిర జూనియర్ స్విమ్మర్స్



**మధిర, నవంబర్ 24, ప్రభాతవార్త :**

భద్రాద్రి జిల్లా కొత్తగూడెం సీఈఆర్‌క్లబ్ స్విమ్మింగ్ పూల్ నందు జరిగిన జిల్లా స్థాయి జూనియర్ సబ్ జూనియర్ స్విమ్మింగ్ సెలక్షన్‌లో మధిర స్లిమర్స్ సత్తాచాటారు. ఈ నెల 27,28వ తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఈత పోటీలలో పాల్గొనేందుకు వీరు స్థానం సంపాదించారు. ఆవుల శాన్వి 50మీ ప్రీ స్టైల్, 50మీ బ్రేస్ట్ స్ట్రోక్, చలువాది ఓమిని 50మీ. బట్టర్ ప్లై, గడ్డమణుగు లక్ష్మీ నిహారిక 50మీ. బట్థర్ ప్లై, 50మీ బ్యాక్‌స్ట్రోక్, కడియం గుణ యశ్వంత్ 50మీ బట్టర్ ప్లై, 50మీ బ్యాక్ స్ట్రోక్, కడియం సుమంత్ 50మీ బ్రేస్ట్ స్ట్రోక్, 50 మీ బ్యాక్ స్ట్రోక్, శ్రీరామోజు సాయి శరత్‌చంద్ర 50మీ బట్టర్ ప్లై, బొడ్డుపల్లి శ్రీభద్ర 100మీ బట్టర్ ప్లై, కొత్తూరు శర్వాస్ గుప్త 50మీ బట్టర్ ప్లై విభాగాల్లో ఎంపికైయ్యారు. వీరికి 2రోజుల పాటు ఖమ్మంలోని పటేల్ స్టేడియంలో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మేనేజర్ పరంధామ రెడ్డి తెలిపారు. మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్‌కుమార్, ప్రచార కార్యదర్శి చలువాది రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో సెలక్షన్‌కి వెళ్ళిన 8మంది జూనియర్ స్విమ్మర్స్ సత్తాచాటి రాష్ట్ర స్థాయికి ఎంపికకావడం పట్ల పట్టణానికి చెందిన ప్రముఖులు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. జూనియర్ స్విమ్మర్స్ వెంట అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు వట్టి సైదులు, ఊట్కూరు భాస్కర్‌రావు, కొత్తూరు నర్సింహారావు, కడెం వెంకటేశ్వరరావు, కంచర్ల చంద్రమోహన్‌రావు, స్విమ్మర్ సభ్యులు ఉన్నారు.

## 5వ వార్డులో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్



**మధిర, నవంబర్ 24, ప్రభాతవార్త :**

మధిర మున్సిపాలిట పరిధిలో నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం గురువారం 5వ వార్డులో కొనసాగింది. వార్డులో కొనసాగింది. వార్డు కౌన్సిలర్ మల్లాది వాసుతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత కలత కమిషనర్ రమాదేవి ఇంటింటికి తిరిగి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యంపై తడి, పొడి చెత్త, వీధి దీపాలు, మంచి నీటి సరఫరా, పన్ను బకాయిలు తదితర అంశాలపై వివరాలు సేకరించారు. అలాగే తడి,పొడి చెత్త వేరు చేయటపై అవగాహన కల్పించడం, పరిసరాలు, పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ ప్రజలకు వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్, వారునడ ఆఫీసర్‌లు, వార్డు ఇన్‌చార్జీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# టీపీసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

*పాల్వంచ, నవంబర్ 24 - ప్రభాతవార్త:*

టీపీసీసీ ఇచ్చిన పిలుపులో భాగంగా రైతు సమస్యలపై అనగా రైతు రుణమాఫీ, రైతుబందు, రైతుబీమా, గిట్టుబాటు ధర, ధరణి పోర్టల్‌లో అవకతవకలపై టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పాల్వంచ మండల తహసీల్దార్‌కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు తెరాస ప్రభుత్వమే కారణం అని, అర్హులైన రైతులకు రైతుబంధు అందడం లేదని, రైతుల రుణమాఫీ లేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అన్నం పెట్టే రైతన్న అప్పులు చేసి అవి తీర్చలేక ఆత్మహత్యలు చేరసుకుంటున్నారని, పంట నష్టపోయిన రైతులకు భీమా సౌకర్యాన్ని



కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ధరణి పోర్టల్‌ను అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు రూపొందించడం వల్ల అనేక అవకతవకలు జరుగుతున్నాయని, పోడు చేసుకునే రైతులపై ప్రభుత్వం బలవంతమైన ప్రభుత్వ ఉద్యోగులను వారిపై ఉసిగొల్పి ఇటు రైతులు, అటు ఫారెస్టు ఉద్యోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని, మొన్న జరిగిన ఎర్రబోడు ఫారెస్టు రేంజ్ అధికారి హత్య ఖచ్చితంగా ప్రభుత్వ హత్యేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, జలీల్, చాంద్‌పాషా, ప్రసాద్, చారీ, కట్టా సోమయ్య, పైడిపల్లి మనోహర్, వీరయ్య చౌదరి, భూక్యా రాము నాయక్, గుండా శ్రీనివాసరావు, లోగాని మురళి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచలో రిలయన్స్ స్మార్ట్‌పాయింట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*పాల్వంచ, నవంబర్ 24 - ప్రభాతవార్త:*




పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచలో నూతనంగా ఏర్పాటు చేసిన రిలయన్స్ స్మార్ట్ పాయింట్‌ను కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గురువారం ప్రారంభించారు. పాత పాల్వంచ బీసీఎం రోడ్‌లో ఏర్పాటు చేసిన స్మార్ట్ పాయింట్ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చిందని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుష్పాల వెంకటేశ్వర్లు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మహిపతి రామలింగం, మంతపురి రాజుగౌడ్, కొత్వాల సత్యనారాయణ, యర్రంశెట్టి ముత్తయ్య, పుష్పాల వెంకటేశ్వర్లు, ఎస్వీఆర్‌కే ఆచార్యులు, చింతా నాగరాజు, బేతంశెట్టి విజయ్, ముత్యాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ జెండా

*సుజాతనగర్, నవంబర్ 24 - ప్రభాతవార్త:*



రైతులకు అంగా కాంగ్రెస్ జెండా ఉంటుందని, ఎన్నికల హామీలను నెరవేర్చేది ఎన్నడూ, సమస్యల పరిష్కారం అయ్యే వరకు పోరాడతామని టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపుడి జగన్ అధ్యక్షతన రైతుల సమస్యలపరిష్కారం కోసం నిరసన తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి వినతి పత్రాన్ని అందించారు. వెంటనే ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేదల భూముల దొరలుపాలు చేయడానికేఈ పోర్టల్‌ను ఏర్పాటు చేశారని, ఇది రైతులకు శాపంగా మారిందన్నారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మడిపల్లి శ్రీనివాస్, పైడా ప్రసాద్, ఎండీ కరీంపాషా, శెట్టి నాగార్జున, కట్టబోయిన శివ, అజ్జు, సైఫుద్దీన్, మాలోత్ మోహన్, వజ్జా శ్రీనివాస్, నర్సింగ్ బిక్షం, రెడ్డబోయిన వెంకన్న, నర్సింగ్ ఉప్పలయ్య, తెల్లబోయిన వెంకటేష్, కోటేష్, కవీణ్, తెల్లబోయిన గోపి, భూషణం, నాగరాజు, గరిక జయరాజు, చిమట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

*ఆళ్లపల్లి ప్రభాతవార్త:*




సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి 21 శాఖలకు గాను 11 శాఖల హాజరవ్వడం పట్ల ఎంపీపీ, జడ్పిటిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి జడ్పిటిసి కొమరం హనుమంతు మట్లాడుతూ.. ప్రజల సమస్యల పట్ల అధికారులు సర్వసభ్య సమావేశంలో చర్చలలో పాల్గొనడానికి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. అధికారులు అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. వైస్ ఎంపీపీ రైస్ ఎల్లయ్య మాట్లాడుతూ.. మన ఊరు మన బడి కార్యక్రమంలో గత 25 సంవత్సరాలు కాలంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలను మన ఊరు మన బడి పథకంలో భాగంగా ఆ పాఠశాలలో గతంలో గోడలతోనే నిర్మించారు. తప్ప పిల్లర్స్ వేసి ఆ పాఠశాలలను నిర్మించలేదు ఇప్పుడు ఆ పాఠశాలలను మన ఊరు మన బడి కార్యక్రమంలో గోడలకు పూతలు వేసి రంగులు వేయడంతో అదే గోడలపైన వర్మ మళ్లీ స్లాప్ వేస్తే కూలిపోయే ప్రమాదం ఉన్నదని పాఠశాల విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సరైన మరమ్మత్తులు లేకపోవడంతో ఆ పాఠశాలలు కూలే పరిస్థితి ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంగమ్మ, తహసీల్దార్ పాదయా సుల్దాన్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

### - పోలీసుల వేదింపులే కారణం అంటున్న బంధువులు

*పాల్వంచ క్రైం, నవంబర్ 24 - ప్రభాతవార్త:*

పోలీసులు అవమానించారని మనస్థాపంతో యువకుడు ఆత్మ హత్య చేసుకున్నాడు. సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం పాల్వంచ మండలం గాజులగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ వీరన్న (30) పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి... పాల్వంచ రూరల్ పోలీసులు అకారణంగా తనను విచక్షణారహితంగా కొట్టారని, ఓ కానిస్టేబుల్ గోడకేసి గుద్ది, లాఠీతో కొడుతూ నోటికి వచ్చినట్లు దుర్భాషలాడటంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసుల వేదింపులు తాళలేక బలవన్మరణానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వేదింపులకు పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు. అయితే మృతుడు వీరన్న మిస్సింగ్ అయ్యాడని ఆదివారం అతని బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారిస్తున్న నేపద్యంలో వీరన్న మరో యువతితో కలిసి అదే రోజు రాత్రి పోలీస్ స్టేషన్‌కు వచ్చారని, ఈ నేపద్యంలో పోలీసులు ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చి, బార్యతో కలిసి ఉండాలంటూ సూచించి ఇంటింటి పంపినట్లు పోలీసులు చెప్పడం విడ్డూరంగా ఉందంటూ బంధువులు ఆరోపిస్తున్నారు. అసలు మృతుడికి ఎలాంటి కుటుంబ సమస్యలు, కలహాలు లేవని, ఆర్థిక ఇబ్బందులు కూడా లేవని, పోలీసులు అకారణంగా కొట్టడం వల్లనే తాను తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని, రక్షించే పోలీసులు చెయ్యి చేసుకోవడంతోనే తన పురువుపోయిందని భావించి ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలిపారు.

## 29న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*అశ్వాపురం,నవంబర్24,ప్రభాతవార్త.*

ఈ నెల 29న ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశమందిరంలో ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వరప్రసాద్ బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జెడ్‌పీటీసీ, ఎంపీటీసీలు, కో ఆప్షన్‌సభ్యులు, సర్పంచులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

# ధరణి పోర్టల్ రద్దుచేసి రైతు రుణమాఫీ అమలుచేయాలి

### -కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ, డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి

*ములకలపల్లి, నవంబర్ 24 ప్రబాతవార్త :*

ప్రభుత్వం భూముల రక్షణకు పెట్టిన ధరణి పోర్టల్ కారణంగా చాలామంది రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెంటనే ధరణి పోర్టల్‌ను రద్దుచేయాలని, రైతు రుణమాఫీని తక్షణమే అమలుచేయాలని, పోడు దారులకు పట్టాలు అందించాలని డిమాండ్ చేస్తూ పీసీసీ, డీసీసీ, సీఎల్పీ ఆదేశాల మేరకు ములకలపల్లి మండల కేంద్రంలో గురువారం జడ్పీటీసీ సున్నం నాగమణి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీతో పాటు సమస్యలపై డీటీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ పోడు సాగుదారులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని, రైతుబీమా, రైతుబంధు పోడు రైతులకు వర్తింపచేయాలని డిమాండ్




చేశారు. ప్రభుత్వం పోడు భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, రైతు సమస్యలను సైతం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తొలుత భారీ ర్యాలీగా కాంగ్రెస్ నాయకులు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని అక్కడ డిప్యూటీ తహశీల్దార్ సుమితకు సమస్యతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తాండ్ర ప్రభాకర్‌రావు, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండీ.అంజుమ్, మండల ఓబీసీ అధ్యక్షుడు పుష్పాల హనుమంతు, నాయకులు పాలకుర్తి రత్న భూషణం, ఖాదర్‌బాబా, పొడియం పండు, గుర్రం కృష్ణమూర్తి, పిడియాల వెంకటేశ్వరరావు, కొండ్రు రవి, మడకం కిరణ్‌బాబు, సోయం గంగరాజు, కోండ్రు మల్లేష్, బూరుగుపల్లి పద్మశ్రీ, ఊకే కాంతమ్మ, సోయం నాగమణి, కోండ్రు లక్ష్మి, వజ్జా వెంకటలక్ష్మి, తాటి లక్ష్మి, నూపా విజయ, తాటి జానకమ్మ, గొల్లమూడి రమేష్, బండారు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎడవల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



చుంచుపల్లి, నవంబర్ 24 - (ప్రభాతవార్త): కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం వెంకటేశ్వరకాలనీ గ్రామ పంచాయతీలో ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో భారీ చేరికలు టీపీసీసీ సభ్యుడు ఎడవల్లి కృష్ణ నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఎడవల్లి అందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎడవల్లి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చేరి మంచి నిర్ణయం తీసుకున్నారని, ఎందుకంటే రేపు రాబోవు రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయేనని, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం మొత్తం తిరుగుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి ప్రజల సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాడుతున్నామన్నారు. పార్టీలో చేరిన వారిలో అజరయ్య, రవీందర్, అక్బర్, సిద్దిక్, మంగ, బాబు, నజ్జు, అబ్దుల్, రహీం, మహ్మద్, లీం, షేక్ చిన్న మీరా, గోరె మియా, రెహాని, శబానా, మంగళ రాధ, విజయకుమారి, బోగి శిరీస; ఉగ్గ పెళ్లి సరోజిని, జాన్ డేవిడ్ రాజు, కన్నీ, కల్యాణ్, నిఖిల్, సాయి, గౌతమ్, సూర్జనా, కిషన్, అశోక్, బేగం, సంధ్యరాణి, హేమలత, సాయిబాబా, కుక్కమూడి శ్రీను, యాకూబ్, ఉమర్, నసీమా, కిరణ్, తాజ్‌లు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం

### - తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా



జూలూరుపాడు, నవంబర్ 24 - (ప్రభాతవార్త): తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. టీపీసీసీ పిలుపు మేరకు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పిలుపు మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, పొదెం వీరయ్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వాటిని విస్మరించి ఒంటెద్దు పోకడను నిరసించారు. రాందాస్ నాయక్, లచ్చు నాయక్, బొడ్డ కృష్ణయ్య, చాపలమడుగు నరసింహారావు, ముత్తినేని రామయ్య, మందా బాబు, తాళ్లూరి అచ్చయ్య, తాటికొండ ప్రసాద్, హుస్సేన్, బానోత్ బాబు, స్వామి, నవీన్‌లు పాల్గొన్నారు.

## జిల్లా శిక్షణా తరగతులను విజయవంతం చేయండి



జూలూరుపాడు, నవంబర్ 24 - (ప్రభాతవార్త): ఈ నెల 26, 27 తేదీల్లో కిసాన్ మోర్చా ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణా తరగతులు కొత్తగూడెం పట్టణంలో కొత్తగూడెం క్లబ్‌లో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు, వాటిని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అన్నారు. ఈ శిక్షణా తరగతులు రాష్ట్రం నుంచి పలువురు రాష్ట్ర నాయకులు,జాతీయ నాయకులు వచ్చి శిక్షణ ఇస్తారన్నారు. ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇంత వరకు రుణమాఫీ చేయకుండా రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని, అదేకాకుండా కేంద్ర పథకాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. వెంటనే వాటిని అమలు చేసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి రమేష్, రమేష్, మాదినేని సతీష్, భూక్యా శ్రీనరు, సిరిపురపు ప్రసాద్, గోపాల్‌రావు, వందనపు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణపుష్పార్చన

పాల్వంచ, నవంబర్ 24 - (ప్రభాతవార్త): మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామాల మధ్య వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి గురువారం సువర్ణ పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. 108 బంగారు పుష్పాలతో సువర్ణ పుష్పార్చన చేశారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన కార్యక్రమాలు నిర్వహించారు.

## బైక్‌లకు సైలెన్సర్ షాట్స్ తొలగింపు



కొత్తగూడెం క్రైం, నవంబర్ 24 - (ప్రభాతవార్త): ద్విచక్రవాహనాలకు వికృత సైలెన్సర్లు వేసి శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న యువకుడికి వన్‌టౌన్ ఎస్సై సయ్యద్ షాహిన జరిమానా విధించారు. వాహనదారులతో అటు పాదచారులకు సైతం ఇబ్బందులు కలిగిస్తున్న కొందరు ఆకతాయిలు ఇటీవల కాలంలో సైలెన్స్ షాట్స్‌తో వికృత శబ్దాలు చేస్తూ ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సై షాహిన్ నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఓ యువకుడిని పట్టుకొని శబ్ద కాలుష్యం సృష్టించడంతో పాటు హెల్మెట్ ధరించకపోవడంతో జరిమానా విధించారు. ఇకపై ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఫారెస్టు అధికారి శ్రీనివాసరావుది ప్రభుత్వ హత్యే

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్



కొత్తగూడెం, నవంబర్ 24 - (ప్రభాతవార్త): గొత్తికోయల దాడిలో ఫారెస్టు రేంజ్ అధికారి శ్రీనివాసరావు హత్యకు గురికావడం దారుణమని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పోడు భూముల సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం కావడం వలేలన అటవీ అధికారులు, గిరిజనుల మధ్య నిత్యం చిచ్చు రేగుతోందని, ప్రభుత్వం చేతగానితనంతో నిజాయితీ పరుడైన ఒక అధికారి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే దీనికి సీఎం కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేయాలని, లేని పక్షంలో బీఎస్పీ తరఫున ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, చెనిగరపు నిరంజన్‌కుమార్, ఆకుతోట పవన్ కల్యాణ్, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.

## 27న ఉమ్మడి జిల్లా సీనియర్స్ రెజ్లింగ్ జట్టు ఎంపిక పోటీలు

కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 24 - (ప్రభాతవార్త): జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల సీనియర్ రెజ్లింగ్ జట్టునరు ఈ నెల 27వ తేదీన ఆదివారం ఉదయం 8 గంటలకు ఎంపిక చేసేందుకు ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీహుస్సేన్ తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనపర్చిన క్రీడాకారులను సీనియర్స్ రెజ్లింగ్ జిల్లా జట్టుకు ఎంపిక చేసి డిసెంబర్ ఒకటో తేదీనాడు హన్మకొండలో జరిగే పోటీలకు ఎంపిక చేస్తారని, మరింత సమాచారం కోసం 8309529743 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.




## అపరాల సాగుపై రైతులకు అవగాహన

చుంచుపల్లి, నవంబర్ 24 - (ప్రభాతవార్త):



కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం ఆధ్వర్యంలో మండలంలో రబీలో అపరాల సాగులో మెళకువలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేవీకే సేద్య విభాగం శాస్త్రవేత్త ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ... రబీలో వరికి ప్రత్యామ్నాయంగా పెసర, మినుము పంటలను వేసుకొని తక్కువ కాలంలో పంటను తీయవచ్చన్నారు. ఈ విధంగా అపరాల పంటతో పంట మార్పిడి చేయడం వల్ల భూసారం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజేశ్వరి, సుమన్, ఏఈవో మమత, గోబ్రియా నాయక్, రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ

పాల్వంచ టౌన్, నవంబర్ 24 - (ప్రభాతవార్త): పాల్వంచ పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్లకార్డులతో విద్యార్థులు ర్యాలీ చేశారు. పాల్వంచ టౌన్ ట్రాఫిక్ ఎస్సై నాగభూషణం పాల్గొని మాట్లాడుతూ... ట్రాఫిక్ రూల్స్ ప్రతీ ఒక్కరూ పాటించాలని, వాటిపట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని అన్నారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నరేష్, పాల్గొన్నారు.

## పీవీకే5 గనిలో ముగిసిన మెడికల్ క్యాంప్



కొత్తగూడెం, నవంబర్ 24 - (ప్రభాతవార్త): పీవీకే 5 గనిలో గత వారం రోజులుగా మెయిన్ ఆస్పత్రి వైద్యులు, మెడికల్ సిబ్బందితో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు ముగిసింది. గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. మెడికల్ క్యాంపును టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్ సందర్శించడం జరిగింది. కార్మికులతో మాట్లాడుతూ... మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకొని డాక్టర్లు చెప్పిన విధంగా ఆరోగ్య సూత్రాలు పాటించడం ద్వారా మనకు మన సంస్థకు మంచి జరుగుతుందని కార్మికులకు తెలిపారు. డాక్టర్ అరుంధతి పాల్గొని కార్మికులకు గుండె జబ్బులు, షుగర్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సేఫ్టీ ఆఫీసర్ షాకీర్, చిలక రాజయ్య, కనకరావు, గడప రాజయ్య, మహేష్, శంకర్‌లు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ స్టేట్‌మీట్‌కు జిల్లా విద్యార్థులు



కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 24 - (ప్రభాతవార్త): సౌత్‌జోన్ స్టేట్ మీట్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రీడాకారులు ఎంపిక య్యారు. గురువారం జరిగిన స్విమ్మింగ్ ఎంపిక పోటీల్లో సుమారు వందమంది పాల్గొనగా వారిలో ప్రతిభ కనపర్చిన వారిని ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే పోటీలకు ఎంపిక చేస్తారని జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ హన్మంతరాజ్ తెలిపారు. నరసింహారెడ్డి, కొండల్‌రావు, కోచ్ సామ్యూల్, సంధ్య, నరహరిలు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచడం అనేది భవిష్యత్ తరాల వారికి దీర్ఘాయుష్షు -ఐఎంఏ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ ఔట్‌గేట్ నందు గ్రీన్‌భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో కుండీలలో మొక్కలు నాటేందుకు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిధులుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షులు డా.సుదర్శన్, డా.సీతారామరాజు పాల్గొని మాట్లాడుతూ .. గ్రీన్‌భద్రాద్రి ఆధ్వర్యంలో 11 సంవత్సరాలుగా పాటు శ్రమించి మొక్కలు పెంచడం అనేది భవిష్యత్ తరాల వారికి దీర్ఘయుష్షును ఇస్తుందని, ఇటువంటి మంచి కార్యక్రమాలకు మా ఐఎంఏ సహాయ సహాకారాలు ఎప్పుడు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌భద్రాద్రి



కోశాధికార శ్రీరంగం సంపత్, ఫౌండర్ బొలిశెట్టి రంగారావు, గౌరవాధ్యక్షులు జీ.బీ.రావు,కట్టా నాగేంద్రబాబు, దూళిపూడి రాంబాబు, బిరు సుధాకర్, కడాలి నాగరాజు, సత్యనారాయణ, రమేష్, అల్లి విజయ్‌కుఆమర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వవిప్ రేగా ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్24:



మండలంలోని గుట్టమల్లారం గ్రామంలోగల శ్రీపంచముఖ వేదగాయత్రీ ఆలయాన్ని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రయువజన నాయకులు ఎన్.ఎన్.రాజు, అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# భారీ బైక్ ర్యాలీతో రేగా కాంతారావుకి ఘన స్వాగతం

సారపాక ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాల్ నందు జరుగు బీఆర్‌ఎస్ పార్టీ చేరికల కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకి గురువారం మొదట భద్రాచలం క్రాస్ రోడ్ నుంచి సారపాక వరకు పెద్ద ఎత్తున భారీ బైక్ ర్యాలీతో స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, యువజన విభాగం నాయకులు, పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలకడం జరిగింది.



జైరేగా నినాదాలతో ర్యాలీ మార్మోగింది.

# కుందురు భగవాన్‌రెడ్డిని పరామర్శించిన రేగాకాంతారావు

సారపాక ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పట్టణంలోని సుందరయ్య నగర్ ఏరియాకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు కుందురు భగవాన్‌రెడ్డికి కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెయ్యి విరగడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగాకాంతారావు గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రేగా కాంతారావు

సారపాక ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పట్టణంలోని గాంధీనగర్ ఏరియాకి చెందిన బండారి చిన్నిపెద్దిరాజు(40) సంవత్సరాలు ఇటీవల కొన్ని రోజుల క్రితం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగాకాంతారావు గురువారం వారి నివాసానికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

పినపాక ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుడిశాల రామనాథం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యకర్తలతో రైతులతో కలిసి స్థానిక తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం ందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను ఎండకడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం మందు నిరసన వ్యక్తం చేశామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పోడు భూములు, ధరణి పోర్టల్, రైతురుణమాఫీల విషయంలో హామీలు ఇచ్చి పూర్తిగా విఫలమైందని, కేసీఆర్ మాటలు నమ్మి రాష్ట్రంలోని రైతులు ఆర్ధికంగా ఎంతో నష్ట పోయారని విమర్శించారు. రైతుల కోసం రైతుల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించడం జరిగింది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమ వ్యతిరేక పథకాలు తీసుకొచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో నూతనంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వలన వందలాదిమంది నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొంబతిని శ్రీనివాస్, అత్తి లక్ష్మీనారాయణ, మురళి, యాలం బుజ్జిబాబు, పొనుగోటి పూర్ణచంద్ర రావు, చందా వరప్రసాద్, బషీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దళిత జర్నలిస్టుకూ దళిత బంధు అందజేయాలి

## టీయూడబ్ల్యూజే, ఐజేయూ డిమాండ్

ఖమ్మం ప్రభాతవార్త :

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న దళితులందరకీ దళిత బంధు అందజేయాలని జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి,ఐజేయూ నాయకులు దళిత బంధు సాధన కమిటీ జిల్లా కన్వీనర్ కే.సైదులు కోరారు. బుధవారం కూసుమంచి మండల కేంద్రంలో జేవీఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన దళిత జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎలక్ట్రానిక్ మీడియా పాలేరు ఐన్యూస్ నాగరాజును కన్వీనర్‌గా ఎన్నుకున్నట్లు తెలిపారు. తిరుమలాయపాలెంకు చెందిన మనం రిపోర్టర్ పప్పులశ్రీనివాసరావు కో కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. కూసుమంచి మండల కన్వీనర్‌గా మన తెలంగాణ రిపోర్టర్ మాతంగి భార్గవ్, నేలకొండపల్లి మండల కన్వీనర్‌గా గంజికుంట్ల వెంకన్న, ఖమ్మంరూరల్ మండల కన్వీనర్ ఆశోక్ తిరుమలాయపాలెం మండల కన్వీనర్‌గా సూర్య రిపోర్టర్ ప్రవీణ్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికిచేరుకుపల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా సూర్య దినపత్రిక బ్యూరో మేడి రమేష్ మనం దినపత్రిక బ్యూరో పురుషోత్తం నియోజకవర్గంలో పనిచేస్తున్న రిపోర్టర్లు పాల్గొన్నారు.



# మిత్రా ఫౌండేషన్ అండ్ ఇంపాక్ట్ ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాసులు

కార్పొరేషన్ ప్రభాతవార్త :

భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న ఇంపాక్ట్ కార్యక్రమానికి ఖమ్మం మున్సిపాలిటీ కమిషనర్ ఆదర్శ్ సురభి, యండమూరి వీరేంద్ర నాద్, గంపా నాగేశ్వర్‌రావులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ మాట్లాడుతూ..సమాజంలో మంచి చెడులు ఉంటాయని నలుగురుని పలకరిస్తూ కలుపుపోవాలని అన్నారు. యువత మారినప్పుడే సమాజం మారుతుందని అలాంటి మార్పునకు యువత నడుం బిగించాలని అన్నారు.



అనంతరం వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిత్రా ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కురువెళ్ళ ప్రవీణ్ కుమార్, విశిష్ట ఫౌండేషన్ చైర్మన్ గుర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి




<u>భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:</u>

భద్రాచలం రాజుపేటలో అఖిల భారత మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. భద్రాచలం, సారపాక, మణుగూరు, ఆసిఫాబాద్, ఉట్నూర్ గ్రామపంచాయతీలు ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఉన్నందున పార్లమెంటు చట్టం పెసా ప్రకారంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు సత్వరమే రాష్ట్ర ఎన్నికల కమిషన్ త్వరితగతిన నిర్ణయం తీసుకొని గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క అంశం ఉన్నత న్యాయస్థానంలో కేసు నడుస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని ఎన్నికలు నిర్వహించి గ్రామపంచాయతీలో పాలకవర్గం ఉంటే కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు జవాబుదారితనం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో గడ్డం వెంకన్నబాబు, బోడిక నరేష్, ఎల్పుల కామయ్య, మీడియం సర్వేశ్వరరావు, సొంది రమణ, బొడిక స్వప్న, కొరసం సుభద్ర, సోడి ముత్యాలక్క, పాయం సీత పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

## -పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన




<u>భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :</u>

రాష్ట్రంలో రైతుల సమస్యలపై భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ వెంటనే రద్దు చేయాలని, రతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతు భీమా పథకం రైతులందరికి వర్తించేవిధంగా చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, సబ్సీడీలో రైతులకు ఎరువులు విత్తనాలు ఇవ్వాలనిలనే డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోని తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, మాజీ గ్రంధాలయ చైర్మన్ బోగాల శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు సతీష్, బంధం శ్రీనివాస్‌గైడ్, బత్తుల తిరుపతయ్య, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, సరేళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమళ్ళ రాము, కారుమంచి సతీష్, మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత, తుమ్మల రాణి, కుమారి, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ నియామకాన్ని వ్యతిరేకిస్తున్నాం

## -రాష్ట్ర అధ్యక్షులు పార్టీ సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి

## -టిడిపి బూర్గంపహాడ్ మండల కమిటీ



<u>సారపాక, ప్రభాతవార్త :</u>

తెలుగుదేశం పార్టీ పినపాక నియోజకవర్గం, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మరియు ముఖ్యనాయకులు, అనుబంధ సంఘ నాయకుల సమావేశం బుధవారం సారపాకలో మండల అధ్యక్షులు తాళ్ళూరి జగదీశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ నియామకం గూర్చి తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏకపక్షముగా తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ నియోజకవర్గ మండల అధ్యక్షులు, ముఖ్యనాయకుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా, గతంలో కూడా అశ్వాపురం 30.09.2022న జరిగిన రాష్ట్ర పరిశీలకుల సమక్షంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలోని సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్ర పరిశీలకు రిపోర్టులను కూడా పరిగణలోకి తీసుకోకుండా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ నియామకాన్ని ఏకపక్షంగా ప్రకటించినందున దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఈ నియమాకాన్ని వెంటనే రద్దు చేయాలని, లేని యెడల పినపాక నియోజకవర్గ పరిధిలోని మండల అధ్యక్షులు, నాయకులు మా పదవులకు రాజీనామా చేయడానికి సైతం సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షులు తుళ్ళూరి ప్రకాష్, పినపాక మండల అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు తాళ్ళూరి జగదీష్, కరకగూడెం మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్, గుండాల మండల అధ్యక్షులు తోలెం సాంబయ్య, మణుగూరు మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీపీయం జాతీయ ఉపాధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన సేవాలాల్ సేన




<u>సారపాక, ప్రభాతవార్త :</u>

గిరిజన రిజర్వేషన్ సాధనకై సేవాలాల్ సేన చేసిన పోరాటం "మేమెంత మందో .. మాకంత వాట" అనే నినాదంతో 10 శాతం గిరిజన రిజర్వేషన్ సాధనకై సేవాలాల్ సేన చేపట్టిన ఉద్యమంలో గిరిజన పోరు గర్జన 10 శాతం రిజర్వేషన్ ఏకైక ఎజెండాలో భాగంగా మద్దతు తెలిపిన రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులకు కృతజనక్షతలు తెలపడంలో భాగంగా బహుజన్ ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాసురామ్ నాయక్‌ను బీఎంపీ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబునాయక్, బీఎంపీ రాష్ట్ర అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.నరేందర్‌పవర్, ధర్మయ్య, రాష్ట్ర ఇంచార్జ్ రవీంద్రామాలి, భారత్‌ముక్తి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వల్గీ ప్రభాకర్, వడత్యరేఖ్యానాయక్, దేపావత్ పరశురాంనాయక్, నెహ్రూ నాయక్, ఓయూజేఏసీ బాలాజీనాయక్, రవినాయక్, కిషన్‌నాయక్, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

# శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో ప్రత్యేకపూజలు

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురువారం బాబావ వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. బావా వారికి అషేకములను, కాగడ హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ సహ్యులు శేఖర్, కెల్లా ప్రకాష్, బైరెడ్డి సీతారామారావు, బైరెడ్డి జయవెంకటరమణ, కెల్లా వేణుగోపాల్ పలువురు భక్తులు పాల్గొన్నారు.

# పెద్ద కమలాపురంలో ఉచిత ఆయుర్వేద శిభిరం

## -150 మంది రోగులకు పరీక్షలు

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



ఆర్లగూడెం ప్రభుత్వం ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు డా.ఆషారాణి ఆధ్వర్యంలో పెద్దకమలాపురం గ్రామంలో గురువారం ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి వీరునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యురాలు డా.ఉషారాణి ప్రజలతో మాట్లాడుతూ ఆజీర్ణంఆయాసం, స్రీలకు చెందిన వ్యాధులు, మూత్రాశాయంలో రాళ్ళు, షుగర్ బ్రుల్ రక్తహీన తదితర రోగాలకు ఆయుర్వేద చికిత్స తో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆమె తెలిపారు. ఈ వైద్యశిభిరంలో సుమారు 150 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కే.బాలరాజు, ఆయుర్వేద వైద్యసిబ్బంంది ఈశ్వరి, రాజు, ఆశావర్కర్ జీ.సత్యవతి, అంగన్‌వాడీ టీచర్ రమణ, స్థామస్తులు పాల్గొన్నారు.

# పైడాకుల మడుగులో ఇంజనీరింగ్ అధికారుల పర్యటన

## -ఆర్‌ఆర్‌ఆర్ పనులను పరిశీలించిన సీఈ ఏ.శ్రీనివాస్‌రెడ్డి,

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున పైడాకుల మడుగు గ్రామంలో జిల్లా రిగేషన్ ఉన్నతాధికారులు గురువారం పర్యంక అక్రమ జరుగుతున్న ఆర్‌ఆర్‌ఆర్ (చిన్నగుబ్బల) మంగీ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. నీటి పారుదల శాఖ సీఈ ఏ.శ్రీనివాసరెడ్డి భద్రాచలం డివిజన్ ఈఈ హెచ్.వి.రాంప్రసాద్‌లు తమ సిబ్బందితో కలిసి ప్రాజెక్టును పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నగుబ్బలమమంగీ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ, ఏఈ రాజుసుహాస్ తదితరులు పాల్గొన్నారు.






## పోడు భూముల హక్కుల కోసం గ్రామసభ

*మణుగూరు రూరల్,నవంబర్ 24 ప్రభాతవార్త:*



మణుగూరు మండలం రామానుజవరం గ్రామపంచాయితీలో గురువారం పోడు భూముల హక్కుల కొరకు గ్రామసభ ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్,టిజిఎస్,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బాడిశ సతీష్ తెలిపారు. రామానుజవరం గ్రామ పంచాయితీలో పోడు భూములకు సంబంధించి 147 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ప్రతి ఒక్క రైతు భూమిని సర్వే చేసి అట్టి సర్వేను గ్రామపంచాయితీ ద్వారా ఆమోదించి తీర్మానం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఫారెస్ట్,రెవిన్యూ భూములకు ధరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్క రైతుకు పట్టా,పాస్‌బుక్‌లు ప్రభుత్వం మంజూరు చేయాలని,ధరఖాస్తు చేసుకొని రైతులకు మరల అవకాశం కల్పించాలని అధికారులను కోరారు. స్పెషల్ ఆఫీసర్ పిఆర్, ఏఈ రామారావు,అటవీ హక్కుల చైర్మన్ మండరి సతీష్, ఉపసర్పంచ్ ప్రభుదాస్, కార్యదర్శి సునీత,వీఆర్ఏ సాలయ్య,టిజిఎస్ జిల్లా నాయకులు కుటుంబరావు,అక్కి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై కాంగ్రెస్ పోరుబాట

### -అధ్యక్షులు గురిజాల గోపి

*మణుగూరు రూరల్,నవంబర్ 24 ప్రభాతవార్త:*



రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొం టున్న సమస్యలపై టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురిజాల గోపి పోరుబాటకు పిలుపు నిచ్చారు. గురువారం మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి తహశీల్ధార్ కార్యాలయం ఎదుట నిరసన,ధర్నా చేపట్టారు.అనంతరం తహశీల్ధార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించారని మండిపడ్డారు. పోడు భూములకు పట్టాలు,ధాన్యం కొనుగోలు,ధరణి పోర్టల్ రద్దు,సమస్యలు,రైతుల రుణమాఫీ,రైతుబంధు పంటనష్టం తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు మహిళా నాయకులు పోడు రైతులు,యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,కిసాన్ మండల అధ్యక్షుడు నాగబండి వెంకటేశ్వర్లు,తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏకకాలంలో రుణమాఫీ పథకం అమలు చేయాలని,ధరణి పోర్టల్ రద్దు చేయాలని,పోడు భూముల సమస్య,మిగులు భూముల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ జనరల్ సెక్రెటరి మిట్టపెల్లి నితిన్,యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్,కార్యదర్శి షేక్ రఫి,చందా వెంకటరత్తమ్మ,చందా నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వవిప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్24:*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు డిసెంబర్ 4న మణుగూరులో జరిగే యూటీఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.రాము, షేక్ మీరాహుస్సేన్, కారం సీతారామయ్య, కిరణ్‌శ్రీనివాస్, బానోత్ భాస్కర్‌రావు, నిట్టా రాంబాబు, రాజ, కృష్ణమూర్తి, కుమారస్వామి, పి.బాబూరావు, పోలెబోయిన అనిల్‌కుమార్, పారిజాతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్‌పై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్24:*



మణుగూరు మండల కేంద్రంలో గురువారం దిగాడ్ థెరిస్సా మహిళామండలి ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్టు మేనేజర్ వట్టి సాగర్‌రెడ్డి, అవుట్‌రీచ్ వర్కర్స్ నాగేంద్ర, సుజాత, ప్రభావతి, ఏఎన్ఎం రాణి, పీఎస్ఏలు జయలక్ష్మి, నీరజ, భూషణం, మాణిక్యం, ప్రమీల, సావిత్రి, స్వర్ణ పాల్గొన్నారు.

## 18ఏళ్లు నిండిన పౌరులందరూ ఓటుహక్కు నమోదుచేసుకోవాలి

### - మణుగూరు తహశీల్దార్ నాగరాజు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్24:*



18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు తమ ఓటుహక్కును నమోదుచేసుకోవాలని మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు అన్నారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నూతన ఓటుహక్కు కోసం 18సంవత్సరాలు నిండిన యువతీయువకులు డిసెంబర్ 8లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరు తమ ఓటరుకార్డును తప్పనిసరిగా ఆధార్‌కు అనుసందానం చేసుకోవాలన్నారు. ఇప్పటికే కేంద్రరాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలోని ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఓటరునమోదు ప్రక్రియలో భాగంగా ఓటరుజాబితాను ప్రతిఒక్క పోలింగ్ స్టేషన్‌లో అందజేశామని, ఆయా పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రతిఒక్కరు ఓటరుజాబితాను పరిశీలించి సరిచేసుకోవాలని ఆయన తెలిపారు.

## డాక్టరేట్ గ్రహీత పదిరావూరికి అయ్యప్పస్వాములు సన్మానం

*అశ్వాపురం,నవంబర్24,ప్రభాతవార్త.*

థాయిలాండ్‌లో అంతర్జాతీయ జ్యోతిష ఫెడరేషన్ ఆధ్వర్యంలో డాక్టరేట్ పురస్కారం పొందిన మొండికుంటకు చెందిన పదిరావూరి శ్రీనివాసాచారిని గురువారం నెల్లిపాక సమీపంలోని గోదావరి తీరప్రాంతంలోవున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంవద్ద మొండికుంట,మల్లెలమడుగుకు చెందిన అయ్యప్ప స్వాములు, మెకానిక్ రాము ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన పదిరావూరి మరెన్నో కీర్త,ప్రతిష్టలు సాధించాలని ఆశాబావం వ్యక్తం చేశారు. అయ్యప్పస్వాములు చామంచుల బిక్షం, అంబటికర్ర శ్రీను, రామగిరి భాస్కర్,తిప్పారెడ్డి శ్రీనివాసరెడ్డి ,ప్రదీప్,దుర్గ.శేఖర్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## సెల్‌వన్ సేవలు పునరుద్ధరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్24:*



మణుగూరులో అద్వాన్నంగా తయారైన సెల్‌వన్ సేవలను పునరుద్ధరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎస్డీ.నాసర్‌పాషా అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. మూడురోజులుగా మణుగూరు ఏరియాలో సెల్‌వన్ సేవలు అద్వాన్నంగా తయారయ్యాయని వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి ఉద్యోగులతో పాటు బీటీపీఎస్, జాతీయబ్యాంకులు, హెవీవాటర్‌ప్లాంటు ఉద్యోగులు ఇతర సంస్థలు బీఎస్ఎన్ఎల్ సేవలపైనే ఆధారపడి ఉన్నాయని సెల్‌వన్ సేవల అంతరాయం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా బీఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి సేవలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.మంగీలాల్, డి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో ఆపరేషన్లు ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్24:*



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గురువారం ఆపరేషన్లు ప్రారంభించారు. తొలిరోజు 4ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు పర్యవేక్షణలో వైద్యులు 4ఆపరేషన్లను నిర్వహించారు. ఇటీవల నూతనంగా ఏర్పాటుచేసిన ఆపరేషన్ థియేటర్లను ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. నూతనంగా ప్రారంభమైన ఆపరేషన్ థియేటర్లలో ఆపరేషన్లను ప్రారంభించడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వవిప్ రేగా ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ సహకారంతో మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటుచేయడంతో పాటు అనేక వసతులను కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్‌కుమార్, ఆర్ఎంవో డాక్టర్ నరేష్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఆనంద్‌రావు, డాక్టర్ శశికళ, డాక్టర్ శిరీష, వైద్యసిబ్బంది స్వాతి, బేబీరాణి, ఫర్జాన, లాల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.






# టేకులపల్లిలో పోడు గ్రామసభ



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అద్యక్షతన పోడు గ్రామసభ గురువారం నిర్వహించారు. ఈ గ్రామ సభలో స్పెషల్ అధికారిగా సీడీపివో మంగతార , యంపీడీవో దుద్దుకూరి బాలరాజులు మాట్లాడారు. పంచాయతీ మొత్తం 126 దరఖాస్తులు వచ్చాయని అందులో 110 అమోదించడం జరిగిందని, 16 వివిధ కారాణాల వలన తిరస్కరించడం జరిగిందని తెలిపారు. అమోదించిన అప్లికేషన్ మొత్తం ఆటవిశాఖ, ఐటిడిఏ కార్యాలయంకు పంపించడం జరుగుతుందని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని వారు పేర్కొన్నారు. ఆనంతరం గ్రామ సభకి వచ్చిన రైతులు చేతులు పైకి ఎత్తి అభ్యంతరం లేదని తెలిపారు. గ్రామసభకు ముందు దాడిలో చనిపోయిన ఫారెస్టు అధికారి శ్రీనివాసరావుకి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపీవో గణేష్‌గాంధీ, ఉపసర్పంచ్ కె. సురేష్, పంచాయతీ వార్డు సభ్యులు నోముల భానుచందర్, తొటకూరి చిట్టమ్మ, రవి, బాబు, పంచాయతీ కార్యదర్శి యల్ కిరణ్, ఆటవిహక్కుల కమిటీ చైర్మన్ ధరావత్ సురేష్, ఆటవిహక్కుల కమిటి కార్యదర్శి బాడ బాలు, సురేల్, వీరభద్రం, పోడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారంలో ఉచిత వైద్యశిబిరం

**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని కిష్టారం పంచాయతీలో ఐటిడిఏ, వైద్యఆరోగ్యశాఖ ఆద్వర్యంలో ఉచిత వైద్యశిభిరంను గురువారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి గర్భిణిలు 45 మంది, చిన్నపిల్లలు 20మంది, చెవి,ముక్కు,గొంతుకి సంబంధించిన వారు 15 మంది, కంటి సమస్య 22మంది ఎముకలు కీళ్లు ఇతర సమస్య గురించి 198మంది ఈ వైద్యశిభిరంలో చికిత్స పొందారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జబ్బా విజయలక్ష్మి, డిప్యూటి జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుకృత, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ సాయిప్రసన్న, చెవి, ముక్కు,గొంతు డాక్టర్ శ్రీలత, సాధారణ చికిత్స డాక్టర్ భావ్‌సింగ్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ విధ్యాసాగర్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సీతమ్మ, సిడిపివో మంగతార, ఆప్తాలమిక్ ఆఫీసర్ భద్రు, సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, డిప్యూటి పారామెడికల్ ఆఫీసర్ పాయం శ్రీను, ఆరోగ్యవిస్తరణ అధికారి దుర్గారావు, క్షయవ్యాధి సూపర్‌వైజర్లు, సర్వన్, శంకర్, సూపర్‌వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, ఈసం శకుంతల, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, హెడ్మాస్టర్ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి శిరిష తదితరులు పాల్గొన్నారు.



# బాలల మేథస్సుకు సరైన వేదిక వైజ్ఞానిక ప్రదర్శన

**-జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఆలోచింపజేసిన ప్రయోగాలు -జిల్లా నుంచి మొత్తం 774 ఎగ్జిబిట్స్ ప్రదర్శన**

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** సైన్స్ అంటేనే ఊహకందని ప్రయోగాల పరంపర...విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న చదువులను ప్రయోగాత్మ కంగా చేసినప్పుడే విద్యార్థి చదివిన చదువుకు సార్థకత అనేది ఉంటుందనేది మేథావులు ఎప్పుడు చెబుతుంటారు. నేర్చుకున్న పరిజ్ఞానాన్ని స్వయంగా సొంత ఆలోచనలతో సమాజానికి



దోహదపడే విధంగా ఏదైనా రూపొందించాలనే ఉత్సుకతతో విద్యార్థులు నిత్యం ప్రయత్నిస్తుంటారు. నాటి పురాతన నాగరితకు నేటి ఆధునిక నాగరికతకు ఎంతో వ్యత్యాసం ఉందనేది అందరికీ తెలిసిందే..ఇదంగా మానవుడి మేథాశక్తి ఫలితంగా వచ్చిన ఫలితాలే అని చెప్పవచ్చు. నూతనసైన్స్ టెక్నాలజీని వినియోగిం చి నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ప్రయోగా లు..ఎన్నో కొత్త విషయాలను ప్రనయోగాల ద్వారానే నేడు వెలుగులోకి వస్తున్న విషయం విధితమే గతంలో ఎటువంటి ఆధునాత పరికరా లు లేకున్నప్పటికి ఆనాటి శాస్త్రవేత్తల మేథోశక్తికి నూతన ఆధునిక పరిజ్ఞానాన్ని జోడించి నేడు విశ్వంలో అనేక ప్రయోగాలు సత్ఫలితాలని స్తున్నాయి. ఇదే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి యేటా విద్యార్థులో దాగిఉన్న మేథస్సును వెలికితీసేందుకు తరగతి గదల్లో నేర్చుకున్న విద్యను ప్రయోగాత్మకంగా విద్యార్థు లు చేసే విధంగా అవకాశం కల్పించడంతో పాటు వాటిని ప్రదర్శణగా ఏర్పాటు చేస్తూ విద్యార్థుల్లో ఉత్సా హాన్ని వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా నింపుతుందనే చెప్పొచ్చు. ఈ వైజ్ఞానిక ప్రదర్శ నలో మానవాళికి దోహదపడే నీరు, పర్యావర ణం, రవాణా, ఆరో గ్యం, పరిశుభ్రత, చారిత్రాత్మక కట్టడాల అభివృద్ధి వంటి పలు అంశాలకు సంబందించి 774 ప్రయోగాలను జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ,



ప్రయివేటు, ఏయిడెడ్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రూపొందించి ఇల్లెందు పట్టణంలోని సింగరేణి ఎయిడెడ్ పాఠశాలలో సైన్స్ ఫేర్ పేరుతో ప్రదర్శింపచేశారు. సైన్స్ ఫేర్‌తో ఇల్లెందు ప్రాంతమంతా సైన్స్ మయంగా మారిపోయింది. వాటిని చూసేందుకు వచ్చిన వారంతా విద్యార్థులు ప్రదర్శింప చేసిన వివిధ ఎగ్జిబిట్స్‌ను



చూసి ఆశ్చర్యముగ్దులయ్యారు. జూనియర్, సీనియర్ విభాగాల పేరుతో వివిధ పాఠశాలలకు సంబందించిన విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు వాటిలో వినియోగించిన పరికరాలు ఎంతో ఆలోచింప చేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల మేథోశక్తిని వెలికితీసేం దుకు నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శ నలు విద్యార్థుల్లోని విజ్ఞానాన్ని వెలికితీసేందుక ఎంతగానో దోహదపడుతున్నాయని ఉపాధ్యా యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**-ఆలోచింప చేసిన విద్యార్థుల ప్రయోగాలు**

జిల్లా స్థాయి వైజ్ఞానికి ప్రదర్శణలో జిల్లా నుంచి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలు ఎంతగానో ఆలోచింప చేశాయనే చెప్పొచ్చు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా తడి, పొడి చెత్త ఆవశ్యకత, వాటిని సద్వినియోగం చేసుకునే విదానాలను విద్యార్థులు కల్లకు కట్టినట్లుగా ప్రయోగాల రూపంలో చూపించారు. పొడి చెత్త ద్వారా విద్యుత్తును ఉత్పతి చేసే ప్రయోగాన్ని పట్టణానికి చెందిన మార్గదర్శిని విద్యార్థులు తయారు చేసిన ప్రయోగం ఎంతగానో ఆకట్టుకుంది. అదే విధంగా రాత్రి సమయాల్లో వంతెనలు మూలమలుపుల వద్ద వాహనాల




ప్రమాదాల నివారణకు సంబందించి మణుగూరు ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రయోగం ఎంతగానో ఆలోచింప చేసంది. బరువైన వాహనాలను, వస్తువులను, సునాయసంగా ఎత్తేవిధంగా ప్రియదర్శిని విద్యార్థులు రూపొందించిన హైడ్రాలిక్ లిఫ్ట్, ఏఏ జబ్బులకు ఏఏ ఔషద మొక్కలు ఉపయోగపడుతాయని ఆయా మొక్కల ప్రదర్శణ, ఓవర్‌హెడ్ ట్యాంకులలో నీరు నిండి వృథాగా పోకుండా ట్యాంక్ నిండిన వెంటనే అలారమ్ మెగే విధంగా 'వాటర్ అలారమ్'ను మాస్టర్ మైండ్స్ పాఠశాల విద్యార్థులు రూపొందించారు. ఇక పర్యావరణ పరిరక్షణ, రవాణా వ్యవస్థ, పరిసరాల పరిశుభ్రత వంటి విషయాలపై విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలు ఎంతగానో ఆలోచింప చేశాయి. అదేవిధంగా గగన తలంలోకి పంపించే రాకెట్ ప్రయోగాలు, గణిత శాస్త్రానికి సంబందించిన వివిధ ప్రయోగాలు సైతం వైజ్ఞానికి పరీక్ష ఎంతగానో ఆకట్టుకుంది. నేటి తరానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న సైన్స్‌తో పాటు అలనాటి పాత పద్దతులను సైతం కల్లకు కట్టినట్లుగా విద్యార్థులు తమ మేథస్సుతో ప్రదర్శింప చేశారు. ఇల్లెందులో ఏర్పాటు చేసిన ఈ వైజ్ఞానిక పరీక్ష బాల మేథావుల విజ్ఞాన బాంఢాగారం అనే చెప్పొచ్చు. మూడు రోజుల పాటు జరిగే ఈ వైజ్ఞానిక పరీక్ష విద్యార్థుల ఆలోచనల్లో ఎంతో మార్పును తీసుకొస్తుందని పలువురు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

## సుక్కాలబోడు పంచాయతీలో ఫారెస్ట్ రైట్స్ కమిటీ తీర్మానం



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని సుక్కాలబోడు గ్రామపంచాయతీలో ఫారెస్టు రైట్స్ కమిటీ ఆద్వర్యంలో గురువారం తీర్మానం చేయడం జరిగిందని ఆ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఫారెస్టు రైట్స్ కమిటీ సమావేశంలో కెవోసి-1లో రైతులు సాగు చేసుకుంటున్న భూమిని సింగరేణి సంస్థ 1980సంవత్సరం నుండి రైతులు భూమిని సాగు చేసుకుంటున్నారని కానీ 2000సంవత్సరం నుండి అక్కడ బొగ్గు ఖనిజాలను వెలికితీయడానికి సింగరేణి సంస్థ సుక్కాలబోడు, జేత్యతండా గిరిజన రైతుల నుండి ఏటువంటి నష్టపరిహారం చెల్లించకుండా వారి భూమిని స్వాదినపరుచుకొని ఖనిజాల కోసం సింగరేణి సంస్థ రైతుల దగ్గర నుండి పోడు భూములను లాక్కున్నారని, తెలంగాణ ముఖ్యమంత్రి ఆటవి హక్కుల కమిటీ సిఫారసు కొరకు గత ఏడాదిలో వెసులుబాటు కల్పించారని అన్నారు. అందువలన అప్పటి భూములపై గిరిజన రైతులకు సర్వహక్కులు కల్పించాలని వారికి పోడు పట్టాలు ఇవ్వాలని ఫారెస్టు రైట్స్ కమిటీ తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య గంగాబాయి, ఉపసర్పంచ్ లక్ష్మి, ఫారెస్టు రైట్స్ కమిటీ నాగేంద్రబాబు, రవికుమార్, పంచాయతీ సెక్రటరి కార్తిక్,వార్డు సభ్యులు, పోడు రైతులు, కాంగ్రెస్ పార్టీనాయకులు భూక్య రవిందర్‌సింగ్, భావ్‌సింగ్‌నాయక్, రాముునాయక్, చంద్రకళ పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్‌వో హత్యకు కేంద్ర రాష్ట్ర పాలకులే భాద్యత వహించాలి

**టేకులపల్లి, ప్రభాతవార్త:** కొత్తగూడెం జిల్లా ఎర్రబోడు గ్రామంలో పోడుభూముల విషయంలో జరిగిన ఘర్షణలో ఫారెస్టు రేంజ్ అధికారి శ్రీనివాసరావు హత్యకు గురైనాడని హత్యకు కేంద్ర, రాష్ట్ర పాలకులే బాధ్యత వహించాలని న్యూడెమోక్రసి తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర పాలకులు కార్పోరేట్ సేవాలో తరిస్తూ కింది స్థాయి అధికారులను బలిపశువులు చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన వ్యతిరేక వైఖరులను మానుకోవాలని డిమాండ్ చేశారు.

## గని కార్మికులకు చలిజాగ్రతలు



**టేకులపల్లి, ప్రభాతవార్త:** కోయగూడెం ఉపరితల గనిలోని కార్మికులు చలి జాగ్రతలపై డాక్టర్ విజయరాజు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. చలికాలంలో గుండె సంభంధిత వ్యాధుల, దీర్ఘకాలిక వ్యాధులైన బి.పి, షుగర్‌లను అదుపులో ఉంచుకోవాలని సూచించారు. ఆదేవిధంగా వ్యాయమంకు కొంత సమయం కేటాయించాలని, ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ సౌరబ్ సుమన్, రక్షణాధికారి కె.ఎస్.ఎన్ రాజు, సంక్షేమాధికారి పి.కృష్ణ, ఫీట్ సెక్రటరి, ఆర్ ఆశోక్‌కముఆర్ ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సర్కార్ హయాంలో వ్యవసాయ రంగం భారం

## ధరణి పోర్టల్‌ను సత్వరమే రద్దు చేయాలి

కామేపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ సర్కార్ అనుసరిస్తున్న విధానాల వలన వ్యవసాయ రంగం భారంగా మారిందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోత్ వెంటప్రవీణ్ కుమార్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు, సర్పంచ్ మాలోత్ రాంచందర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నేత ముక్తి సాంబశివరావు ధ్వజమెత్తారు. రైతాంగ సమస్యలపై మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రమైన కామేపల్లిలో



పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. భారీ ప్రదర్శన నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన మెమోరాండంను డిప్యూటీ తహశీల్దార్ టి. రవీందర్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. అన్నదాతల సమస్యల పరిష్కారంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. ధరణి పోర్టల్‌ను సత్వరమే రద్దు చేయాలని, సాగుదారులందరికి పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారావత్ బాలు, గుగులోత్ విజయమోహన్, ఉప సర్పంచులు భూక్యా సునీతశ్రీరాములు, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యాలాలు నాయక్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, నల్లమోతు వెంకటనర్సయ్య, పుచ్చకాయల అప్పారావు, కొర్రా రాములు, బండి నర్సింహారావు, భూక్యా కిషన్, అంబడిపూడి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బానోత్ వస్రాంనాయక్, హట్కర్ శంకర్, జక్కంపూడి శ్రీను, గాడేపల్లి నర్సయ్య, కోలా వెంకటేశ్వర్లు, గాడేపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు జాజిరి రాము, ఎస్సీ సెల్ నాయకులు కనకపూడి వీరస్వామి, తడికమళ్ళ బాబు, రేగళ్ళ అంజయ్య, సైదులు, తంగేళ్ళపల్లి తిరుపతయ్య స్వామి, మాలోత్ లాలు, వాంకుడోత్ శ్రీను, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్‌కుమార్, గండు సాగర్, బానోత్ రమేష్, లావుడ్యా సాయి, జర్పుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# జాస్తిపల్లి నుండి భద్రాచలం వరకు అయ్యప్ప భక్తుల పాదయాత్ర

కామేపల్లి, ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామం నుండి భద్రాచలం వరకు అయ్యప్ప మాల ధరించిన 41మంది స్వాములు గురువారం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర చేపట్టిన వారికి కామేపల్లి అయ్యప్ప భక్తమండలి కమిటీ స్వాగతం పలికారు. సాధారంగా ఆహ్వానించి పూజ చేసి వారికి అల్పాహారం ఏర్పాటు చేసి ఊట్కూరు గ్రామం వరకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రాయల నరేష్ .రాయల వెంకటేశ్వర్లు, బత్తుల మల్లయ్య, తమ్మిశెట్టి సంపత్‌కుమార్, దేవెండ్ల కొండ తదితరులు



పాల్గొన్నారు. కన్నమాల రాంబాబు స్వామి, భాగం రామారావు స్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, తంగిళ్ళపల్లి తిరుపతయ్య స్వామి, గట్ల వెంకన్న స్వాములు వారికి స్వాగతం పలికారు.

### నిత్యాన్నదానం

కామేపల్లి అయ్యప్ప భక్తమండలి ఆధ్వర్యంలో 41రోజులు నిత్యాన్నదానంలో భాగంగా 21వ, రోజు కన్నమాల రాంబాబు స్వామి, భాగం రామారావు స్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, తంగిళ్ళపల్లి తిరుపతయ్య స్వామి, గట్ల వెంకన్న స్వామిల అధ్వర్యంలో గురువారం సాంప్రదాయ బద్ధంగా పడిపూజ నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దుంపటి ఉపేందర్ స్వామి, గుగ్గిళ్ల నిఖిల్ స్వామి, అమిరిబోయిన తిరపయ్య స్వామి, అమర బోయిన రాజేష్‌స్వామి, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు నేస్తం పురస్కార గ్రహీత రమేష్‌కు సత్కారం

కామేపల్లి, ప్రభాతవార్త:

కామేపల్లి వార్త సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో రైతు నేస్తం పురస్కారాన్ని మాజీ భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా గురువారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోతు వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనా రాయణ, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు, సర్పంచులు మాలోత్ రాంచందర్, దారావత్ బాలు, గుగులోత్ విజయమోహన్, ఉప సర్పంచులు భూక్యా సునీతశ్రీరాములు, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు యూత్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలునాయక్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, నల్లమోతు వెంకటనర్సయ్య, పుచ్చకాయల అప్పారావు, కొర్రా రాములు, బండి నర్సిం హారావు, భూక్యా కిషన్, అంబడిపూడి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బానోత్ వస్రాం, వెంకటేశ్వర్లు, గాడేపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు జాజిరి రాము, ఎస్సీ సెల్ నాయకులు కనకపూడి వీరస్వామి, తడికమళ్ళ బాబు, రేగళ్ళ అంజయ్య, సైదులు, తంగేళ్ళపల్లి తిరుపతయ్య స్వామి, మాలోత్ లాలు, వాంకుడోత్ శ్రీను, యువ జన కాంగ్రెస్ నాయకులు ఆలోత్ మో హన్, మాలోత్ ప్రేమ్‌కుమార్, గండు సాగర్, బానోత్ రమేష్, మాలోత్ రాము, లావుడ్యా సాయి, జర్పుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై తహశీల్దార్‌కు వినతి



అశ్వాపురం, నవంబర్24, ప్రభాతవార్త.

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ గురువారంకాంగ్రెస్ నాయకులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అందులో ప్రధానంగా రైతు రుణమాఫీ చేయాలని, ధరణి పోర్టల్‌ను రద్దుచేసి పాత తరహాలో పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పోడు సాగుదారులకు హక్కుపత్రాలు జారీ చేయాలని తెలిపారు. వినతిపత్రం అందజేసినవారిలో పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య, ఎంపీటీసీలు పోరెడ్డి విజయలక్ష్మి, బేతం రామకృష్ణ, బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి తూము వీరరాఘవులు, యూత్ నాయకులు బొల్లినేని సురేష్, గంగుల ఫకీరయ్య, సబ్కా వీరయ్య, కలేటి వీరయ్య, మాదినేని నర్సింహారావు, పూనం అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం



అశ్వాపురం, నవంబర్24, ప్రభాతవార్త.

మండలంలోని మాదిగల ఆత్మీయ సమ్మేళనం గురువారం దోసపాటి రంగారావు-భారతి కళ్యాణమండపంలో ఈసంపల్లి పున్నారావు, మందా హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎన్నో యేండ్లుగా మాదిగలు అన్నిరంగాలలో వెనుకబాటుకు గురవుతున్నారని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు పొందేవరకు అంతా ఐక్యంగా వుండాలని, గిరిజనులతో సోదరభావంతో సహజీవనం చేస్తున్న తమకు వారే అడ్డు తగులుతున్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి రవికుమార్, గుర్రం ప్రసాద్, గద్దల రామకృష్ణ, నాగేశ్వరరావు, ఈసంపల్లి శివ, కృష్ణ, సురేష్, రావులపల్లి వెంకటేశ్వర్లు, మేకల అంజిబాబు, ఇల్లటూరి మహేష్, మడిపల్లి రమేష్, మామిడాల శివయ్య, నర్సింహారావు, వెంకటనర్సయ్య, రామకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.




## ఇరుముడి పూజలో పాల్గొన్న సున్నం నాగమణి

దమ్మపేట, నవంబర్ 24 ప్రభాతవార్త:



దమ్మపేట మండల పరిధిలోని నాచారం గ్రామంలో గల శ్రీకృష్ణుడి ఆలయంలో గురువారం అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. గురుస్వాముల సమక్షంలో అయ్యప్ప మాలదారులకు ఇరుముడి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి పాల్గొని పూజలు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ప్రదాన కార్యదర్శి హరిబాబు, చీకటి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాస ముగింపు పూజలు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త:



భక్తిశ్రద్ధలతో పోలిస్వర్గం పూజలు కార్తీక మాస ముగింపును గురువారం భక్తులు నిర్వహించుకోవడం జరిగింది. మహిళలు పోలిస్వర్గం నోము ఆచరించారు. తెల్లవారుజామున గృహాల వద్ద, శివాలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. చెరువుల్లో, కాలువల వద్ద అరటిడొప్పలలో దీపాలు వెలిగించి విడిచిపెట్టారు. ఈ క్రమంలో పట్టణంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## ఏవో తారాదేవికి ఎమ్మెల్యే హరిప్రియ అభినందన



కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:

కామేపల్లి మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవిని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ గురువారం అభినందించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో రైతు నేస్తం పురస్కారం తారాదేవి అందుకోవడంతో ఆమెను అభినందించి సేవలను కొనియాడారు. వ్యవసాయ రంగ అభివృద్ధిలో, వ్యవసాయ పరంగా ప్రభుత్వ పథకాల అమలులో విశేష కృషి చేస్తూ వృత్తికే వన్నె తేవడం, ఉత్తమ పురస్కారంను స్వీకరించటం ప్రశంసనీయమన్నారు. మరింతగా కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోడ గాంధీ, ఏఈవోలు కిన్నెర ప్రతిభ, పి. వేదిత పాల్గొన్నారు.

## తారాదేవికి ఘన సన్మానం



కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి. తారాదేవిని గురువారం ఘనంగా సన్మానించారు. స్థానిక రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఎరువులు, పురుగు మందులు, విత్తన డీలర్లు శాలువా కప్పి సత్కరించి సేవలను కొనియాడారు. తారాదేవి ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో రైతు నేస్తం పురస్కారాన్ని పొందడంతో ఆమెను ఘనంగా సన్మానించి వారు సేవలను కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త చిలుముల రమేష్, కట్టా కిషోర్, గట్టి కొప్పులనారాయణరెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వం

**-నీటి రాతలుగా మారిన ఎన్నికల హామీలు-ప్రజలే గుణపాఠం చెపుతారు**
**-వైరా కాంగ్రెస్ ఇంచార్జి రామ్మూర్తి నాయక్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల**
**-ఎంఆర్ఓ కార్యాలయం ముందు దర్నా, నిరసన**





**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 24**

ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను విస్మరించటంతో పాటు లక్ష రూపాయల రైతుల ఋణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీలు నీటి మీద రాతల్లా మారాయిని వైరా నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి దారావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజులలు అన్నారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల తాహాశీల్దార్ కార్యాలయం ముందు మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, పిసిసి సభ్యులు దారావత్ భద్రునాయక్‌ల అధ ్యర్వంలో దర్నా చేసి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు లభించకపోగా కనీసం కొనుగోలు కేంద్రాలనైనా సకాలంలో ఏర్పాటుచేయలేదని విమర్శించారు. ధరణి పోర్టల్‌లో ఉన్న తప్పులను సరిచేయడంతోపాటు ధరణిపోర్టల్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేసారు. గ్రామీణ ప్రాంతాలలో వేలాది మంది రైతులు భూ సమస్యలను ఎదుర్కోంటున్నారని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు ఏజెన్సీప్రాంతాలలో అనేక ఏళ్లుగా పోడు సాగు దారులు పట్టాలివ్వాలని ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిమ ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తప్పిదం వల్లనే పారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందన్నారు బంగారు తెలంగాణ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ సిఎం కెసిఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారేగాని, ఆచరణలో మాత్రం శూన్యమన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆర్దికంగా ఇబ్బందులు ఎదుర్కోంటున్న దళితులకు దళితబంధు పథకం అని ప్రవేశపెట్టి తెరాస కార్యకర్తలకే కట్టబెడుతున్నారని విమర్శించారు. అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందివ్వాలని డిమాండ్ చేసారు. తెలంగాణాలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ది పనులే నేడు కనిపిస్తున్నాయన్నారు. ప్రజల్లో కాంగ్రెస్‌పట్ల మంచి ఆదరణ పెరుగుతుందని కార్యకర్తలు గ్రామాల్లో పార్టీ ఉన్నతికి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాహశీల్దార్ కోట రవికుమార్‌కు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎస్‌టి సెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల్, పాటి నర్సయ్య, ఎస్‌సి సెల్ వీర ప్రతాప్‌టోనీ, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, ఈసాల చాయాదేవి, గుండ్ల జగన్నాధం, వాంకుడోతు బజ్యానాయక్, సొసైటీ డైరక్టర్ హీరాలాల్, సాబీర్, రాజేష్, హనుమ, తారాచంద్, చాంద్‌పాషా, చట్టు వీరభద్రం, బోడ సేట్‌రాం, బాలు, రవి, బండారి రాములు, రాజేష్ పాల్గొన్నారు.

## వైరా వార్త




## బిసి కాలనీలో మెడికల్ కిట్లు పంపిణీ



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 24**

కారేపల్లి బిసి కాలనీలో షుగర్, బిపి పేషంట్లకు ఎంసిడి మందుల కిట్‌లను సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, మండల వైద్యాదికారి యాసా హన్మంతరావులు పంపిణీ చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఉందని, కార్పోరేట్ స్థాయిలో వైద్యసేవలు అందుతున్నాయని చెప్పారు. ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటికి తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించటంతోపాటు బిపి,షుగర్, ఇతర వ్యాధులపై అవగాహన కల్పిస్తూ మందులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అత్యవసర సమయాల్లో అవసమైతే బాదితులను ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి పంపిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుధారాణి,సూపర్వైజర్లు సూర్యం, ఎఎన్‌ఎం శ్యామల, ఆశ కార్యకర్తలు కళ్యాణి,కుమారి, దేవకరుణ పాల్గొన్నారు.

## కాంగ్రేస్ నాయకుల నిరసన ర్యాలీ



**వైరా,నవంబర్24,ప్రభాతవార్త:**

వైరాలో రైతుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నాయకుడు మల్లు భట్టీవిక్రమార్క ఆదేశాల మేరకు కాంగ్రేస్ శ్రేణులు నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా వైరాలో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం దాసరి దానేలు, శీలం వెంకటనర్సి రెడ్డి మాట్లాడుతూ మోసపూరిత హామీలతో వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ధరణి పోర్టల్ సమస్యలు పరిష్కరించలేదని, ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించిందని, తక్షణమే రైతు సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేటి నర్సింహారావు, పమ్మి అశోక్, చప్పిడి వెంకటేశ్వర్లు, శీలం నాగిరెడ్డి, తోటకూర నాగేశ్వరరావు, మట్టూరి క్రిష్ణారావు, వాడపల్లి నర్సింహారావు, వెంపటి నాగేశ్వరరావు, నూతి వెంకటేశ్వరరావు, మోదుగు మురళి, సత్తెనపల్లి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీకి వెన్నుదన్నుగా వాసిరెడ్డి కుటుంబం



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 24**

సింగరేణి మండలంలో సిపిఎంకు సాయుదపోరాట యోధుడు స్వర్గీయ వాసిరెడ్డి అప్పారావు కుటుంబం వెన్నుదన్నుగా నిలిచేదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఎం సుబ్బారావు, జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బూక్యా వీరభద్రం అన్నారు. వాసిరెడ్డి అప్పారావు కుమారుడు ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు గురువారం కారేపల్లిలో జరిగిన సంస్మరణ సభలో ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, తలారి దేవప్రకాష్, నరేంద్ర, వజ్జా రామారావు, ఎంపిటిసి వడ్డే అజయ్‌బాబు పాల్గొన్నారు.

## 11వ వార్డులో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమీషనర్ అనిత



**వైరా,నవంబర్24,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కొనసాగు తుంది. గురువారం మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను మున్సిపాల్ ఇంచార్జి కమీషనర్ అనిత ఆ వార్డు కౌన్సిలర్ దారెల్లి పవిత్రకుమారితో కలిసి పరిశీలిం చారు. డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను తీపించడంతో పాటు పలుచోట్ల చెత్త తొలగించే విధంగా కమీషనర్ అనిత సిబ్బందికి సూచనలు చేశారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులపై పలు వార్డుల్లో పారిశుద్ధ్య డ్రైవ్ కొనసాగుతుందని , ప్రతిఒక్కరూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు ప్రబలకుండా ఉంటా యని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా బుట్టల్లో వేసి మున్సిపాలిటీ వాహనం వచ్చినప్పుడు వాటిల్లో వేయాలని కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్‌పెక్టర్ చాపల వెంకటేశ్వర్లు, అంబర్లపూడి మురళి, నంద్రు నాగరాజు, వెంకట్రావు, నవీన్‌తో పాటు పలువురు మున్సిపాల్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో సామూహిక శీమంతాలు



**వైరా,నవంబర్24,ప్రభాతవార్త:**

పోషక నిర్మాణ కార్యక్రమంలో గురువారం వైరాలో అన్ని సెంటర్‌ల పరిధిలోని గర్భిణీల సామూహిక శీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైరనమన్ జైపాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పోషణ గర్భిణీ స్త్రీలు ఆహారం తీసుకునే ప్రభుత్వ హాస్పిటల్‌లోని డెలివరీ కావాలని, సామాజిక ఆరోగ్యమైన శిశువులకు జన్మనిస్తారని అన్నారు. ఏసిడిపివో ధనమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకమైన రైస్ గర్భిణీలు, పిల్లలకి భోజనం అందిస్తుున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం టి.శాంతకుమారి, స్వర్ణలత, స్వప్న, డాక్టర్ రిషిత, స్కూల్ టీచర్లు రజిత, అంగన్‌వాడీ టీచర్ అనిత, రాధ, జోయతి, పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సహాయం



**వైరా,నవంబర్24,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గౌహతి అస్సాంలో ఐఐటి సీటు సాధించిన పెద్దప్రోలు గాయత్రికి చదువుల నిమిత్తం రూ.18వేలను, సీనియర్ లయన్ మెంబర్ నాళ్ల నాగేశ్వరరావు, నాగ మల్లేశ్వరి వివాహ వార్షికోత్సవం పురస్క రించుకొని అందించారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డుకాదని, ప్రతిభ ఉండి చదువు లేక పోయిన వారిని లయన్స్‌క్లబ్ ఎల్లవేళలా సహా యం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, సభ్యులు నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, కొల్లా రాంబాబు, చక్రవర్తి, రామకృష్ణ, మిట్టపల్లి సత్యంబాబు, పెనుగొండ ఉపేంద్రరావు, కెవి.సుబ్బారావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, మాదినేని సునీత, మచ్చా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలి

**వైరా, నవంబర్24, ప్రభాతవార్త:** సిపిఐ ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్ కార్యాలయం ముదు మండలంలో అర్హులైన వారు అందరికి రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఇవ్వాలని ఆందోళన చేసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు మాట్లాడుతూ టిఆర్ఎస్ అధికారం చేపట్టి 8 సంవత్సరాల కానున్న అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు దళితులకు మూడెకరాల భూమి ఇంటి స్థలం కలిగి ఉండి ఇళ్ళు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు మంజూరు చేయలేదన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, బండారుపల్లి ముత్తయ్య, ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్, మూటకొండ, ఆళ్ళ రాంబాబు, గంజనబోయిన తిరుమలయ్య, బట్టు లక్ష్మయ్య, కొండ రామకృష్ణ, బండారుపల్లి రవి, పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం పంట విస్తీర్ణం పెంపుదలపై అవగాహన

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 24*

మండల పరిధిలోని మిట్టపల్లి రైతు వేదికలో సత్తుపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారావు అధ్యక్షతన వ్యవసాయ అదికారులకు మండలంలో అయిల్‌పామ్ పంట విస్తీర్ణం పెంపుదల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, కెవికె వైరా శాస్త్రవేత్త డాక్టర్ హేమంత్‌కుమార హాజరయ్యారు. నరసింహారావు మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ద్వారా



అయిల్‌ఫామ్ మొక్కలను డ్రిప్‌పై రాయితీపై అందజేస్తున్నామన్నారు అయిల్‌పాం పంట సాగుచేయదలచిన రైతులు మొక్కకు రూ. 173 రూపాయలు ప్రభుత్వం చెల్లించగా రైతు తన వాటాకింద 20 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు . జిల్లా ఉద్యానవన అధికారిణి మాట్లాడుతూ సబ్బిడినిరైతులు వినియోగించుకోని లాభసాటి వ్యవసాయంవైపు మొగ్గుచూపాలన్నారు వైరా కెవికె శాస్త్రవేత్త డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ మిర్చిపంట తెగుళ్ల నివారణకు వాడాల్సిన మందులు తెలియజేసాఉ ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ డివిజన్ అధికారులు, డివిజన్ ఉద్యానవన అధికారిణి, ఆయిల ఫెడ్ అధికారి, డివిజన్ ఎఈఇలు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు హత్య ప్రభుత్వ హత్యగా పరిగణించాలి

*పెనుబల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త*



ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు హత్య ప్రభుత్వ హత్యగా పరిగణించాలని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు డిమాండ్ చేశారు. పార్టీ మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ గుత్తి కోయలు జరిపిన హత్యను తీవ్రంగా ఖండించారు. ఈ హత్యకు కారణం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే అని, ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంభిస్తుందని, పోడు రైతుల దగ్గర నుండి 30, 40 సంవత్సరాల నుండి సాగు చేసుకునే భూమిని లాక్కునే చర్యలు చేశారని, ఫారెస్ట్ అధికారులను ట్రాంచి కొట్టమని పంపింది ఈ రాష్ట్ర ప్రభుత్వమే అన్నారు. గ్రామసభల్లో గందరగోళ పద్ధతిని అవలంబించకుండా, స్పష్టంగా తీర్మానాలను చేయాలని, పోడు సాగుదారులకు ఫారెస్ట్ అధికారుల మధ్య విబేధాలు సృష్టించే పద్ధతి మానుకోవాలన్నారు. ఈ సమావేశంలోచెమట విశ్వనాథం ,నల్లమల్ల అరుణ్ ప్రతాప్, కుంజా రాములు, గుడిమెట్ల బాబు, మిట్టపల్లి నాగమణి, పోతిని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై కాంగ్రెస్ నాయకులు ధర్నా



*పెనుబల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త*

ు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్నా రామకృష్ణ, మానవతారాయ్ ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై భారీ సంఖ్యలో నాయకులు, రైతులతో కలిసి రైతు సమస్యలపై ధర్నా చేపట్టారు. ధరణి పోర్టల్ రద్దు చేయాలని, రైతుభీమా, రైతు ఋణమాఫీ, పోడు భూములు, పంటలకు గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోలు ప్రభుత్వమే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి వైస్ ప్రెసిడెంట్ మామిళ్ళ సత్యనారాయణ, గాదే శ్రీనివాసరావు, ఈడా కమలాకర్, రామకృష్ణారెడ్డి, కర్రి మల్లయ్య, మామిళ్ల నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, కొనపాకుల కృష్ణ, రాజేష్, కొనకాల రమేష్, జన్ని శివ, నున్నా యువసేన సభ్యులు ఐ. అంబేద్కర్, జన్ని నాగరాజు, జోజి, చీట్టు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో స్వచ్‌భారత్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్24:*



మణుగూరు ప్రథమ శ్రేణి జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో గురు వారం మణుగూరు బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు స్వచ్‌భారత్ కార్య క్రమాన్ని నిర్వహించారు. కోర్టు ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించి గుంతలు పూడ్చారు. ఈ కార్యక్రమాన్ని మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు కుర్మా విజయారావు, చిర్రా రవి, కందిమల్ల నర్సింహారావు, బద్దం శ్రీనివాసరెడ్డి, అశోక్, పోశం భాస్కర్, సర్వేశ్వరరావు, శైలజ, కవిత, సంధ్య, లావణ్య, కోర్టు కానిస్టేబుల్ కోటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాయల



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 24*

మండల పరిధిలోని నూతన్‌కల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు గరువారం ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మంచి ధరను పొందాలని సూచించారు. కెసిఆర్ రైతు పక్ష పాతిగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూము శ్రీనివాసరావు, గంగదేవిపాడు సొసైటీ వైస్‌చైర్మన్ తూము వీరభద్రరావు, మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్, సిఈవో సాంబశివరావు, వైరా మార్కెట్ డైరక్టర్ నాయుడు శ్రీనివాసరావు, ఎంపిటిసిలు బానోతు మోహన్, కనకయ్య, శెట్టి పల్లి లక్ష్మణరావు, కళ్యాణపు కృష్ణయ్య, వెంకటయ్య, కేతినేని చలపతి, సొసైటీ డైరక్టర్లు వెంకటరెడ్డి, ముప్పా రామారావు, లక్ష్మీదేవి, చెరుకూరి గోపాలరావు, ఎఈఓ త్రివేణి పాల్గొన్నారు.

## నూతనకల్లులో మందుల కిట్ పంపిణీ



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 24*

మండల పరిధిలోని నూతనకల్లులో సర్పంచ్ తూము శ్రీనివాసరావు చేతుల మీదుగా రక్తపోటు, మదుమేహం మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో వాడే వారికి మందుల కిట్‌ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మందులు వాడేవారికి హెల్త్ సూపర్వైజర్ కె పెద్ద పుల్లయ్య ఆరోగ్య సూచనలు చేసారు అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని ఆరోగ్య సూచనలు పాటించాలన్నారు షుగర్ వ్యాది గ్రస్తులుకూడా క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. ప్రతి నెల ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు అన్నపూర్ణ, శిరీష, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మీ, ఆశా కార్యకర్త రేణుక పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా రమేష్

*తల్లాడ, ప్రభాతవార్త,*



మండల పరిధిలోని గోపాలపేటకు చెందిన పనితి రమేష్‌ను రాష్ట్ర ప్రవేటు ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు నియామక పత్రాన్ని అందజేసారు. రమేష్ మాట్లాడుతూ తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు ప్రవేటు కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంటు చేయాలని ఎస్సీ ఎస్టీ బిసి సామాజిక వర్గ ఉద్యోగులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసారు. ప్రవేటు ఉద్యోగులకు నింంతరం తమ సంఘం అండగా ఉంటుందన్నారు తనను నియమించిన గంధం రాములు, ఉపాధ్యక్షులు వెంకట్, సోషల్ మీడియా ఇంచార్జి మోహన్ నాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు .




## రైతు ఋణమాఫీను వెంటనే అమలు చేయాలి



*కల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు సత్తుపల్లి నియోజకవర్గ టిపిసిసి అధికార ప్రతినిధి, నిరుద్యోగ జేఏసి చైర్మన్ కోటూరి మానవతారాయ్ ఆదేశాల మేరకు కల్లూరు మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి గురువారం తహశీల్దార్‌ను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతులకు వెంటనే ఋణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని, ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దుచేయాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని, రైతుబంధు, రైతుభీమా అర్హులైన రైతులందరికీ వర్తింజేయాలని, రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, గిట్టుబాటను ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు దామాల రాజు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్య శివకుమార్ నాయక్, కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కర్నాటి వెంకటరెడ్డి, ముస్లిం పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ జానీపాషా, కిసాన్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు కృష్ణ, కమ్లి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందుల సత్యనారాయణ, బొబ్బిలి, మగ్బుల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మానవతారాయ్



*కల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణంలోని డిఎన్‌పి కన్వెన్షన్ హాల్‌లో బుధవారం రాత్రి జరిగిన మోదుగు యశోద, జమలయ్య దంపతుల కుమారుడు శ్రావణ్–శృతిగ్రేస్‌ల వివాహ విందు కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ హాజరై వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## ఆశా కార్యకర్తలకు యూనిఫాం చీరలు పంపిణి




*కల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు గురువారం ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో యూనిఫాం చీరలు పంపిణీ చేశారు. అలాగే బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు మందుల కిట్లు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కిట్ బ్యాగుల్లో నిరక్షరాస్యులు సైతం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం గుర్తుపెట్టుకుని మాత్రలు వేసుకునేలా మూడు అరలు ఉన్నాయని, ప్రతి నెలా వీటిలో మాత్రలు పెట్టి ఇవ్వడం జరుగుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమితి అధ్యక్షులు డాక్టర్ లక్కినేని రఘు, వైద్యులు డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీజన్య, డాక్టర్ శ్రీవిద్య, సిహెచ్ఓ జే. రేవతి, కె. జయశ్రీ, పి. విజయశ్రీ, ఫార్మసిస్ట్ నవీన్, ఛార్లెస్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

*నేలకొండపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:*
రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న పోడు భూములు, ధాన్యం కొనుగోళ్ళు, ధరణి, రైతుల రుణమాఫీ, రైతుభీమా వంటి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు గురువారం నేలకొండపలి ్లలోని మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించారు. అంతకు ముందు మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం నుంచి వారు నినాధాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా



వారు నినాధాలు చేసారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రసంగించారు. అనంతరం, మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వారు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, స్థానిక ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, మండల కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, దోసపాటి చంద్రశేఖర్, దండా సత్యనారాయణ, చిట్యాల రమేష్, పొట్టపింజర రవి, వెంకన్న, కొమ్మినేని భాస్కరరావు, పాలడుగు అప్పారావు, ఉన్నం వెంకటేశ్వర్లు, తోళ్ళ బుచ్చాలు, యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాధ్ పాల్గొన్నారు.

# తప్పడు ధృవపత్రాలు సృష్టించి ఇంటి స్థలం రిజిస్ట్రేషన్‌పై విచారణ

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*
తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఇంటి స్దలం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఎంపీడీవో కార్యాలయంలో చేసిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన అధికారులు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కాకరవాయి గ్రామానికి చెందిన అన్నం సూరారెడ్డి, అన్నం వెంకటరెడ్డిల వారి తండ్రి నుంచి వచ్చిన స్దిరాస్దిలో 20 సంవత్సరాల క్రితం బండారు నారాయణరెడ్డికి సుమారు 4గంటల భూమిని విక్రయించగా మిగిలి ఉన్న భూమి మాకు ఉన్నది. కానీ ఇట్టి క్రమంలో బండారి నారాయణరెడ్డి తన కుమారుడైన రాకేష్ రెడ్డికి ఇంటి స్దలాన్ని రిజిస్ట్రేషన్ చేయించే క్రమంలో అన్నం సూరారెడ్డి, అన్నం వెంకటరెడ్డిల మిగిలి ఉన్న సుమారు 2 కుంటల భూమిని తప్పుడు దృవపత్రాలు



సృష్టించి ఏలాంటి ఆధారాలు లేకుండా రిజిష్టర్‌లను ప్రలోభ పెట్టి ఎవ్వరికి తెలియకుండా దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, అన్నం లింగారెడ్డి ఆరోపిస్తున్నాడు. ఇట్టి గ్రామంలో కాకరవాయి గ్రామ పంచాయితీలో విక్రయించిన ఇంటి స్దలానికి గ్రామ పంచాయితీ వారు ఇంటి నెంబర్ ఇచ్చారు. గాని మిగులు ఉన్న భూమికి ఏలాంటి పత్రాలు లేవని ఎంపీడీవో కార్యాయలంలో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదును స్వీకరించిన అధికారులు గురువారం కాకరవాయిలో విచారణ చేపట్టి ఫిర్యాదులలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు, పెద్దమనుషుల సమక్షంలో స్టెట్‌మెంట్ రికార్‌నడ చేసి పెద్ద మనుషుల సమావేశంలో అధికారులైన ఎంపీవో రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి పావని స్టెట్‌మెంట్ చదివి వినిపించారు. అనంతరం పెదనద మనుషులు దానిపై సంతకాలు చేసి ఉన్నాయి. అన్నం సూరారెడ్డి కొడుకు అన్నం లింగారెడ్డి తప్పుడు దృవపత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకోవడం కాకుండా మాపై తప్పుడు ఫిర్యాదులు చేసి కోర్టుకు ఆశ్రయించారని ఆయన అన్నారు. కూసుమంచి రిజిస్ట్రేషన్ మిగిలి ఉన్న భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి మా ఇంటి స్దలాన్ని మాకు ఇప్పించాలని ఆయన కోరారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన



*ముదిగొండ,నవంబర్ 24, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని సువర్ణపురం గ్రామంలో రూ. 20లోల వ్యయంతో నూతనంగా నిర్మించబోతునన సీసీ రోడ్డుకు శంకుస్దాపన చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు అనంతరం ఇటవల మరణించిన వారి కుటుంబాలను గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సువర్ణపురం సర్పంచ్ కొట్టే అరుణ, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ముదిగొండ సర్పంచ్ మందరపు లక్ష్మీ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోట్ల ప్రసాద్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు తోట ధర్మారావు, నెలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ బత్తుల వీరారెడ్డి, నాయకులు మందరపు ఎర్ర వెంకన్న, టీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్, తెరాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వల్లబి గ్రామంలో మహా అన్నదానం

*ముదిగొండ, నవంబర్ 24, ప్రభాతవార్త :*



వల్లబి గ్రామంలో రామాలయం నందు కార్తీక మాస సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మండల కన్వీనర్ పోట్ల వెంకటప్రసాద్‌రావు, గ్రామ సర్పంచ్ పోట్ల కృష్ణకుమారి చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురపల్లి కుటంబరావు, మాజీ ఎఎంసీ డైరెక్టర్ బిక్షాల ధనమూర్తి, ఆలయ అర్చకులు వంగురి అనంతరాములు, సూరవల్లి రామకృష్ణ, పోట్ల రవి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనలతో విద్యార్థులకు వాస్తవిక జ్ఞానం



*కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:*
ప్రయోగాలు, ప్రాజెక్టులు, క్షేత్ర పర్యటనలు, నమూనాల తయారీ, సైన్స్‌కు సంబంధించిన కృత్యాలతో విద్యార్థులకు వాస్తవిక జ్ఞానం లభిస్తుందని ఎంజెపల్లి సైన్స్ ఉపాధ్యాయుడు పెసర ప్రభాకర్‌రెడ్డి అన్నారు.క్షేత్ర ప్రదర్శన ద్వారా గురువారం విద్యార్ధులకు అవగాహన కల్పించారు. .విద్యార్ధులు పుస్తకం అభ్యసించిన జ్ఞానం కంటే నిజజీవితంలో చేయడం ద్వారా మాత్రమే ఎక్కువ జ్ఞాన సముపార్జన చేయగలరని అన్నారు.మొక్కల నుండి ఆహారోత్పత్తి ఆవరణ వ్యవస్దలు అనే పాఠాలు వివరించడానికి 8వ,తరగతి చదువుతున్న విద్యార్ధులను చెరువు, పంట పొలాల క్షేత్ర ప్యటనలకు తీసికొని వెళ్ళడం జరిగింద న్నారు.వరి పంట సాగు విధానం, వరి పంట సాగులో భాగంగా నేలను సిద్దం చేయడం, వరి పంట సాగులో నీటి పారుదల ఆవశ్యకత, వరి పంటకు వేసే ఎరువులు, వరి పంటపై వచ్చే తెగుళ్ళు , వాటి వ్యాధి నివారణోపాయాలు, వాటికి వాడే పురుగుమందులు, కలుపు నివారణ, అధిక దిగుబడుల కోసం చేసే కృత్యాలు, వరిపంట నూర్పిడులు, వివిధ పంటల సాగు విధానాలపై అవగాహన కల్పించారు చెరువు ఆవరణ వ్యవస్ధ, దానిలోని జీవ, నిర్జీవ అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో 8వ,తరగతి చదువుతున్న విద్యార్దినీ, విద్యార్ధులు పాల్గొన్నారు.

## విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు

**కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అధ్యక్షతన విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు కొరకై సమావేశం శుక్రవారం నిర్వహించారు.హైస్కూల్‌లో వికలాంగులకు బస్‌పాస్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ తీర్ధాల చిదంబరం, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, లాల్‌బి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



*నేలకొండపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:*
ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తన్నీరు సత్యనారాయణ పిలుపు నిచ్చారు. గురువారం నాచేపల్లి గ్రామం నందు ఆగ్రామ ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. రైతులు తాము పండించిన ధాన్యం ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాలకు తీసుకు వెళ్ళి తగిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి గ్రామ సర్పంచ్ మండడి రాజేష్ , ఎంపిటిసి బాబూరావు, గ్రామ మాజీ సర్పంచ్ నేరెళ్ళ నర్సింహరావు, సొసైటీ ఉపాధ్యక్షుడు రేగళ్ళ రవి, డైరక్టర్‌లు సిరికొండ బ్రహ్మయ్య, మండడి వెంకటేశ్వరరావు, భుజంగరావు, సొసైటీ సిఇవో కోటయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మండల సెమినార్‌ను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:*
ఈ నెల 25వ తేదీన మూటాపురం గ్రామం నందు జరిగే మండల స్దాయి సెమినార్‌ను, డిసెంబర్ 29,30,31 తేదీలలో ఖమ్మం నగరంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహసభలను జయంప్రదం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం మూటాపురం గ్రామం నందు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ శు క్రవారం మూటాపురంలో జరిగే సెమినార్‌కు ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి.జ్యోతి, సిపిఎం జిల్లా నాయకులు బండి రమేష్ హజరుకానున్నారని ఆయన చెప్పారు. ఈ సెమినార్‌కు అధిక సంఖ్యలో రైతులు, కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటి అధ్యక్షుడు ఇంటూరి శేఖర్, ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మీ, నాయకులు పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి సభ్యుడుగా పగిడికత్తుల

*నేలకొండపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:*



తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి సభ్యుడుగా నేలకొండపల్లి గ్రామానికి చెందిన పగిడికత్తుల నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మిర్యాలగూడలో బుధవారం జరిగిన సంఘం రాష్ట్ర మహసభలలో రా ష్ట్ర కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ హమాలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై ఉద్యమించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. సంఘంను మరింత పటిష్టంగా చేసేందుకు తన శక్తివంచన లేకుండా పని చేస్తానని చెప్పారు. నాగేశ్వరరావు ఎన్నిక పట్ల పలువురు హర్షం ప్రకటించారు.

# ఎఫ్ఆర్వోకు నివాళులర్పిస్తున్న కలెక్టర్



**కొత్తగూడెం, నవంబర్ 24 - ప్రభాతవార్త:** విధుల నిర్వహణలో మంగళవారం గొత్తికోయల చేతిలో హత్యకు గురైన ఎఫ్ఆర్వో శ్రీనివాసరావుకు గురువారం కలెక్టరేట్‌లో సంతాపసభ నిర్వహించారు. కలెక్టర్ అనుదీప్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, డీఆర్వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, గిరిజన ఇంజనీరింగ్ విభాగం ఈఈ తానాజీ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవోపేతంగా కోటిదీపోత్సవ మహోత్సవం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం దగ్గరలో గల శ్రీఅహోబిల మఠంలో శ్రీనృసింహాసేవావాహిని ఆధ్వర్యంలో కార్తీకమాసం చివరిరోజు అమావాస్యను పురస్కరించుకుని కోటిదీపోత్సవ మహోత్సవాన్ని బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా కార్తీకదామోదరం నిర్వహించి ఈ కోటిదీపోత్సవ తంతును మొదలుపెట్టారు. కొత్తగూడెం స్పెషల్ బ్రాంచ్ సీ.ఐ స్వామి, అర్చకులు కృష్ణచైతన్యలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా సుమారు 2500ల పైగా భక్తులు పాల్గొని దీపాలను వెలిగించి శ్రీస్వామి అనుగ్రహానికి పాత్రులయ్యారని అర్చకులు కృష్ణచైతన్య పేర్కొన్నారు.

## ఐఎస్ఎల్ టోర్నమెంట్‌కు వసతి సౌకర్యాలపై అధికారులకు పీవో దిశానిర్దేశ్యం

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఈ నెల 28 నుండి పాల్వంచ, కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్లో ప్రారంభమయ్యే సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ (ఐఎస్ఎల్)టోర్నమెంట్‌కు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి దిశా నిర్ధేశ్యం కల్పించడం జరిగిందని ఐటిడిఏ అధికారి గౌతమ్‌పోట్రు అన్నారు. గురువారం తన ఛాంబర్‌లో సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్‌లకు కల్పించాల్సిన వసతి సౌకర్యాల గురించి మరియు రాబోయే విద్యార్థిని విద్యార్థులు యొక్క బాగోగుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గడువు దగ్గర పడుతున్నందున సొసైటీకి సంబంధించిన సభ్యులు సూచించిన విధంగా ప్రతి ఒక్కరికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా వసతులు కల్పించినందున సంబంధిత అకాడమిడేషన్ కమిటీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్తున్న విద్యార్థుల



పరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా చూడాలని, దానికి క్రీడాస్థలంలో ఏర్పాటు చేసిన అన్ని సౌకర్యాలు కరెక్ట్‌గా ఉన్నది .. లేనిది సంబంధిత ఉపాధ్యాయులు చూడాలని, చలికాలం నడస్తున్నందున వారికి ఏర్పాటు ఏసిన పాఠశాలల దగ్గర అందరూ ఉండే విధంగా ముఖ్యండా అకాడమిడేషన్ కమిటితో పాటు వర్కర్లు అందుబాటులో ఉండాలని, ప్రతి చోట మెడికల్‌కు సంబంధింఇన క్యాంపులు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని సంబంధిత క్రీడల అధికారితో పాటు పీడీ పీఈటీలు చూసుకోవాలని, వేరే జిల్లాల నుండి వచ్చిన ప్రతి ఒక్క క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత మన పైన ఉందని, దానికి తగినట్లు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీ.డీ.ట్రావెల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవీ, క్రీడల అధికారి డాక్టర్ వీరునాయక్, సంబంధిత క్రీడలకు సంబంధించిన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఆహ్వానం పలికిన కలెక్టర్

**కొత్తగూడెం, నవంబర్ 24 - ప్రభాతవార్త:**



జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించేందుకు వచ్చిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌కు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆహ్వానం పలికారు. గురువారం రాత్రి ఆయన జిల్లాకు చేరుకున్నారు. సింగరేణి అతిథి గృహానికి వచ్చిన ఎన్నికల అధికారికి ఆయన పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

## ఉమాసమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాన్నదానం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలంలో వెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న ఉమాసమేత రామలింగేశ్వర స్వామి ఆలయముందు కార్తీక మాసం అయిపోయిన సందర్భంగా పాడ్యమి రోజు సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల రోజులు భక్తులు ఉపవాసాలతో ఎంతో భక్తి శ్రద్ధలతో శివుడికి ఆరాధిస్తారు. కనుక అటువంటి శివానుగ్రహం కలగాలని శివుని భోజనం చేసే ఎంతో మంచిదని ఆలయం వారు ఒక వెయ్యి మంది అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యగణేష్ శర్మ, తుమ్మలపల్లి సతీష్‌కుమార్, గాదె మాధవరెడ్డి, అడబాల సురేష్, గాదె స్వర్ణశ్రీ, అమృతసాయిలక్ష్మీ, రమా, రాజమణి, అధిక సంఖలో భక్తులు పాల్గొన్నారు.

## సింగరేణి గెస్ట్‌హౌస్‌లో దొంగల హల్‌చల్

**లక్ష్మీదేవిపల్లి, నవబర్ 24 - ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి గెస్ట్‌హౌస్‌లో బుధవారం అర్ధరాత్రి సమయంలో రెండు క్వార్టర్లలో దొంగతనానికి చోరులు యత్నించి హల్‌చల్ చేశారు. సెక్యూరిటీ మేనేజర్ వెంకటరమణ ఇంట్లో నానా హంగామా సృష్టించారు. అక్కడ ఏమీ దొరకకపోవడంతో పక్కనే ఉన్న వీరయ్య వాళ్ల ఇంట్లో పడి 15 తులాల వెండి పదివేల రూపాయల నగదు దోచుకొని వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్ వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేశారు. దొంగలను త్వర లోనే పట్టు కొంటామని తెలిపారు.



